జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 14 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 98 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: చతుర్దశి - 12:22:29 వరకు నక్షత్రంరోహిణి - 22:15:05 వరకు కరణంశకుని - 12:22:29 వరకు, చతుష్పాద - 22:24:49 వరకు పక్షంకృష్ణ యోగంధృతి - 13:14:59 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు

### విదేశీ పర్యటనకు బయల్దేరిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జూన్13(ప్రజాజ్యోతి): భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు బయల్దేరారు. ఫ్రాన్స్, స్లోవేకియాలలో మోదీ పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయా దేశాలతో ద్వైపాక్షిక, వాణిజ్య, వ్యాపార సంబంధాలపై చర్చలు జరపడంతోపాటు ఫ్రాన్స్‌లో జరిగే జీ7 దేశాల సదస్సులో కడా పాల్గొంటారు. ఈ సదస్సులో వివిధ దేశాధినేతలతో సమావేశమవుతారు. ఇందుకోసం న్యూఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి

మిగతా1 2లో..

## తదుపరి ఆర్మీచీఫ్‌గా జనరల్ ధీరజ్ సేథ్

### ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రప్రభుత్వం

న్యూఢిల్లీ,జూన్13(ప్రజాజ్యోతి): ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గాబాధ్యతలు నిర్వహిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ ను తదుపరి చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా నియమిస్తూ భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ ఏడాది జూన్ 30న పదవీ విరమణ చేయబోతున్నారు. ధీరజ్ సేథ్ జూన్ 30 మధ్యాహ్నం నుంచి ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరిస్తారు. ఆయన

మిగతా 2లో..

# తీయదనం మాటున గరళం..!

## అడ్డదారుల్లో వ్యాపారం..!!



వేసవి కాలం వచ్చిందంటే మామిడి పండ్ల సందడి మొదలవుతుంది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరి మనసు దోచుకునే మధుర ఫలం మామిడి. రుచికి, పోషక విలువలకు పేరుగాంచిన ఈ పండు ఇప్పుడు ప్రజలకు ముప్పుగా మారుతుందన్న ఆందోళన వ్యక్తమవుతుంది. సహజసిద్ధంగా మగ్గించాల్సిన మామిడి కాయలను కొంతమంది వ్యాపారులు కాల్షియం కార్బైడ్, ఇథనాల్ వంటి రసాయనాలతో కృత్రిమంగా మగ్గించి మార్కెట్‌లో విక్రయిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. వారి వ్యాపారంలో భాగంగా ఆర్థిక లాభాపేక్ష కోసం ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి.

### మామిడిని మగ్గించేందుకు నిషేధిత రసాయనాల వినియోగమా..?


### చిరు వ్యాపారుల నుంచి హోల్‌సేల్ వ్యాపారుల వరకు యథేచ్ఛగా అమ్మకాలు

### కాల్షియం కార్బైడ్, ఇథనాల్‌తో 24 గంటల్లోనే పండ్లుగా మారుతున్న వైనం

### ఇంత జరుగుతున్నా అధికారుల తనిఖీలు ఎక్కడ?

### ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నప్పటికీ చర్యలు ఎప్పుడు..?

ఇల్లందు, జూన్ 13 (ప్రజాజ్యోతి): వేసవి కాలం వచ్చిందంటే మామిడి పండ్ల సందడి మొదలవుతుంది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరి మనసు దోచుకునే మధుర ఫలం మామిడి. రుచికి, పోషక విలువలకు పేరుగాంచిన ఈ పండు ఇప్పుడు ప్రజలకు ముప్పుగా మారుతుందన్న ఆందోళన వ్యక్తమవుతుంది. సహజసిద్ధంగా మగ్గించాల్సిన మామిడి కాయలను కొంతమంది వ్యాపారులు కాల్షియం కార్బైడ్, ఇథనాల్ వంటి రసాయనాలతో కృత్రిమంగా మగ్గించి మార్కెట్‌లో విక్రయిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. వారి వ్యాపారంలో భాగంగా ఆర్థిక లాభాపేక్ష కోసం ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. మామిడి పండ్ల సీజన్ ప్రారంభం కావడంతో మార్కెట్లలో వ్యాపారం జోరందుకుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ఎక్కడ చూసినా మామిడి పండ్ల విక్రయాలు కనిపిస్తున్నాయి. అయితే బయటకు ఆకర్షణీయంగా కనిపించే పండ్ల వెనుక విషపూరిత రసాయనాల ముప్పు దాగి ఉందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. సహజంగా మగ్గేందుకు సమయం పడుతుందనే కారణంతో కొంతమంది వ్యాపారులు త్వరితగతిన లాభాలు పొందేందుకు కృత్రిమ పద్ధతులను ఆశ్రయిస్తున్నట్లు తెలుస్తుంది.



### సహజ రుచికి గుడ్‌బై..!:

ఒకప్పుడు మామిడి పండ్లకు ప్రత్యేకమైన తియ్యదనం, పరిమళం ఉండేది. గడ్డి, వడ్లు, బట్టిల్లో సహజంగా మగ్గించిన పండ్లు నోరూరించే రుచితో వినియోగదారులను ఆకట్టుకునేవి. ప్రస్తుతం మార్కెట్‌లో లభిస్తున్న అనేక పండ్లలో ఆ సహజ రుచి కనిపించడం లేదని ప్రజలు చెబుతున్నారు. బయటకు పసుపు రంగులో మెరిసిపోతున్నా లోపల పూర్తిగా మగ్గకపోవడం, రుచి తగ్గిపోవడం సాధారణమైందని వినియోగదారులు వాపోతున్నారు.

### 24 గంటల్లోనే పండ్లుగా!..

సహజంగా మామిడి కాయలు మగ్గేందుకు నాలుగు నుంచి ఏడు రోజుల వరకు సమయం పడుతుంది. కానీ కాల్షియం కార్బైడ్, ఇథనాల్ వంటి రసాయనాల సహాయంతో 24 నుంచి 48 గంటల్లోనే పచ్చి కాయలను పండ్లుగా మార్చేస్తున్నట్లు సమాచారం. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా సరుకు త్వరగా సిద్ధం చేసేందుకు వ్యాపారులు ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారని తెలుస్తుంది. ఫలితంగా పండ్లు బయటకు



పండినట్లే కనిపించినా వాటి నాణ్యత, రుచి తీవ్రంగా దెబ్బతింటుంది.

### కాల్షియం కార్బైడ్ ప్రమాదకరం :

మామిడి పండ్లను త్వరగా మగ్గించేందుకు ఉపయోగించే కాల్షియం కార్బైడ్ ఆరోగ్యానికి మిగతా 12లో..



## పశ్చిమాసియాలో శాంతి దిశగా కీలక అడుగులు

- 24 గంటల్లోనే అమెరికా- ఇరాన్ శాంతి ఒప్పందం
- డీల్‌పై ఎలక్ట్రానిక్ విధానంలో ఇరువురి సంతకాలు
- పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కీలక ప్రకటన

న్యూఢిల్లీ ,జూన్13(ప్రజాజ్యోతి): దాదాపు 3 నెలలకుపైగా పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొనగా ఎట్టకేలకు దీనికి ఎండ్ కార్డ్ పడేలా కనిపిస్తోంది. అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం మరో 24 గంటల్లో ఖరారయ్యే అవకాశం ఉందని పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ తాజాగా ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. అమెరికా ఇరాన్ మధ్య చర్చలు దాదాపు తుది దశకు చేరుకున్నాయని, ఒప్పందం ఖరారైన వెంటనే డీల్‌పై ఎలక్ట్రానిక్ విధానంలో సంతకాలు జరిగేలా పాకిస్థాన్ ఏర్పాట్లు చేస్తున్నట్లు షరీఫ్ తెలిపారు. దీనికి సంబంధించి ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో శనివారం ఓ పోస్ట్ చేశారు. “శాంతి ఒప్పందానికి మేం ఎప్పుడూ ఇంత దగ్గరగా రాలేదు. మరో 24 గంటల్లోనే ఒప్పందం ఖరారయ్యే అవకాశం ఉంది. తర్వాత మిగతా 2లో..

## ఎప్పటికీ అణ్వాయుధాలు తయారు చేయం

- అణ్వాయుధాలపై అమెరికాకు ఇరాన్ హామీ!!
- అమెరికా దాడిలోనే భారతీయులు మృతి
- నిబంధనలు పాటిస్తేనే ఒప్పందంపై సంతకం
- ట్రంప్ ఆరోపణలను ఖండించిన ఇరాన్


న్యూఢిల్లీ ,జూన్13(ప్రజాజ్యోతి): అమెరికా-ఇరాన్ మధ్య చర్చల్లో కీలక పురోగతి మిగతా 2లో..

## తృణమూల్ పార్టీలో కొనసాగుతున్న సంక్షోభం

- సీనియర్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్ షాక్
- టీఎంసీ తిరుగుబాటు ఎంపీల గ్రూపులో చేరిక
- యూటర్న్ తీసుకున్న మరో ఎంపి కళ్యాణ్ బెనర్జీ
- అభిషేక్ బెనర్జీ తన కొడుకు లాంటి వాడంటూ కితాబు

న్యూఢిల్లీ ,జూన్13(ప్రజాజ్యోతి): తృణమూల్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో తలెత్తిన సంక్షోభం కొనసాగుతోంది. మరోవైపు అంతర్గత వ్యవహారాలు క్షణక్షణానికి మారుతూ ఉత్కంఠ రేపుతున్నాయి. పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీకి తాజాగా ఆ పార్టీ సీనియర్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్ షాక్ ఇచ్చారు. టీఎంసీ తిరుగుబాటు ఎంపీల గ్రూపులో శనివారంనాడు చేరారు. అనంతరం మరో అసమ్మతి ఎంపీ శతాబ్ది రాయ్‌తో కలిసి కేంద్ర

మిగతా 2లో..



## హైదరాబాద్‌లో భారీ వర్షం

### పలు ప్రాంతాల్లో రహదారులు జలమయం

### అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్

### అధికారులు సమన్వయంతో వెళ్లాలని ఆదేశం



హైదరాబాద్,జూన్13(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, యూసుఫ్‌గూడ, సనత్ నగర్, ఫిలింనగర్, పంజాగుట్ట, ఎర్రగడ్డ, బోరబండ, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాచుపల్లి, హైదర్ నగర్, ప్రగతినగర్, మూసాపేట్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. శంషాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారి జలమయమై చెరువును తలపిస్తోంది. రోడ్డంతా నీటితో నిండిపోవడంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో 'హై అలర్ట్' ప్రకటించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. వర్షాల వల్ల నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అందించే వర్ష సూచన వివరాల ఆధారంగా అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని సీఎం సూచించారు. నగరంలో సాధారణంగా మిగతా 2లో..

## తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ సింగరేణి

### కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

### డిపెండెంట్ కార్మికులకు నియామక పత్రాలు



మంచిర్యాల,జూన్13(ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా కేంద్రంలో సింగరేణి డిపెండెంట్ కార్మికుల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల కింద ఎంపికైన 335 మంది డిపెండెంట్ కార్మికులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ లాంటిదని, కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కారుణ్య నియామకాల ప్రక్రియను వేగవంతం చేసి, మిగతా 2లో..

## పాస్ పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీస్ భేష్

హైదరాబాద్,జూన్13(ప్రజాజ్యోతి): పాస్‌పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీసులకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. దేశంలోనే ఉత్తమ పోలీసు ధ్రువీకరణ సేవలకు గాను 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డు' వరించింది. 2025-26 సంవత్సరంలో

మిగతా 2లో..

# సంపాదకీయం

## ఎల్‌నినో కార్యాచరణ ఏదీ?

ఎల్‌నినో హెచ్చరికల నేపథ్యంలో పాలకులు అప్రమత్తం కావాల్సి ఉంది. ముఖ్యంగా సాగు, తాగునీరుతో పాటు, వ్యవసాయ విధానంపై ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం కావాల్సి ఉండగా అంలాంటిదేమీ కనిపించడం లేదు. ఇప్పుడు దీని ప్రభావంతో భారతదేశానికి కరువు కాలం కమ్ముకొస్తుంది. దీనిపై ప్రజలను రైతులను అప్రమత్తం చేయడంతో పాటు, కార్యాచరణకు సిద్ధం కావాల్సి ఉంది. నైరుతి రుతు పవనాల రాకతో వర్షాలు పడతాయి.. వ్యవసాయం బాగుంటుందని ఆశిస్తున్న రైతులకు ఇది అశనిపాతం లాంటిదే. ఎల్ నినో వచ్చేసిందని.. ఈ రుతు పవనాల సమయంలో అది మరింత బలపడుతుందని భాతర వాతావరణ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఇదే సమయంలో ఎల్ నినో ప్రారంభం అయినట్లు జపాన్ వాతావరణ సంస్థ జూన్ 11వ తేదీన అధికారికంగా ప్రకటించటం విశేషం. పసిఫిక్ సముద్రం ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగటాన్ని ఎల్ నినో అంటారు. సముద్ర ఉపరితల జలాల ఉష్ణోగ్రత సహజంగా 3.4 డిగ్రీలుగా ఉంటుంది. ఇప్పుడు అది పాయింట్ 5 శాతం పెరిగింది. అంటే సముద్రం నీరు ఉండాల్సిన వేడి కంటే అధిక వేడిగా ఉన్నాయి. దీన్ని ఎల్‌నినో అంటారు. జూన్ నుంచి ఆగస్ట్ మధ్య కాలంలో ఎల్‌నినో మరింత బలపడుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. జూలై మధ్య నుంచి తూర్పు పసిఫిక్ అంతటా విస్తరిస్తుందని.. ఇదంతా రుతు పవనాల కాలంలోనే జరుగుతుందని వాతావరణ శాఖ నివేదిక స్పష్టం చేస్తుంది. సహజంగా నైరుతి రుతు పవనాల సీజన్ లో చల్లటి వాతావరణంతోపాటు నికరంగా వర్షాలు పడతాయి. ఎల్‌నినో ప్రభావంతో సముద్రం నీరు వేడెక్కటం వల్ల సముద్రం నుంచి భూమిపైకి వేడి గాలులు వీస్తాయి. భూమిపై ఎక్కువగా పొడి వాతావరణం ఉంటుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. వర్షపాతం తక్కువగా ఉంటుంది. దీంతో కరువు వస్తుంది. దీనికితోడు అక్కడక్కడ కుండపోత వర్షాలు ఉంటాయి. క్లౌడ్ బరస్టులు ఉంటాయి. దీని వల్ల విపత్తులు వచ్చే ప్రమాదం ఉంది. వర్షాలు తక్కువగా ఉండటం వల్ల నీళ్ల కొరత ఏర్పడుతుంది. మంచి నీళ్లకు.. సాగునీటికి ఇబ్బందులు తలెత్తుతాయి. వ్యవసాయానికి అవసరం అయిన నీళ్లు లేక పంటలు పండవు. ఆదాయం లేక రైతులు, రైతు కూలీలకు ఇబ్బంది వస్తుంది. ఎల్‌నినో అధికారంగా ప్రారంభం అయిన భారత వాతావరణ శాఖ ప్రకటనతో ప్రభుత్వాలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. రైతులు పంటలు సాగు చేసే విషయంలో అప్రమత్తంగా ఉండాలి. అన్నింటికి మించి పంటలకు సంబంధించి ఆరుతడి పంటలకు రైతులను ప్రోత్సాహించాలి. సాగునీటి లభ్యత తక్కువగా ఉంటుంది కాబట్టి, వరి లాంటి పంటలకు రైతులు దూరంగా ఉండాలి. మనకున్న వనరులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కార్యాచరణ సిద్ధం చేయాలి. ఎల్‌నినోకు కారణం ఓ రకంగా చెప్పాలంటే పర్యావరణ విధ్వంసమే. మన చేజేతులా పర్యావరణ విధ్వంసానికి పాల్పడిన పాపానికి విపరీత వాతావరణ పరిస్థితులు ఎదుర్కోబోతున్నాం. వాతావరణ మార్పు, పర్యావరణ వ్యవస్థ నష్టం, భూమి ఎడారీకరణ వంటి తీవ్రమైన పరిణామాలతో మానవ-ప్రేరిత పర్యావరణ నష్టం పెరుగుతుంది. పర్యావరణాన్ని పరిరక్షించడం, భూమి మరియు ప్రకృతిని వాటి సహజ స్థితికి పునరుద్ధరించడం ఇప్పుడు అంరి తక్షణ కర్తవ్యం కావాలి. భూమిని రక్షించడానికి, పునరుద్ధరించడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. పర్యావరణ విధ్వంసం నిరంతరంగా సాగడంవ వల్ల మన భూమి భవిష్యత్తు ప్రమాదంలో పడింది. ఎడారీకరణ, భూమి క్షీణత, కరువు అనేది మన కాలంలోని అత్యంత ముఖ్యమైన పర్యావరణ సవాళ్లలో ఒకటి. ఇటీవలే జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నాం. అయినా మనలో మార్పు కానరావడం లేదు. చెరువులను మింగేస్తున్నాం. ప్లాస్టిక్ భూతాన్ని భూమిపైకి వదిలేస్తున్నాం. మన పర్యావరణాన్ని రక్షించడానికి ప్రపంచవ్యాప్త అవగాహన, కార్యాచరణను ప్రోత్సహించడానికి మాటలతో సరిపెడుతున్నాం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పర్యావరణంపై దృష్టి సారించి, ఏటా చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి ఎల్‌నినో ప్రభఆవాలు వచ్చే వచ్చేవి కావు. ఇప్పటికైనా మనమంతా భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తి, పద్ధతులపై దృష్టి సారించాలి. మన భవిష్యత్తు, మన తరం, భూమి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాలు ఆ వైపు కార్యాచరణను రూపొందించి కచ్చితంగా అమలు చేయాలి. పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు, సైన్సు సంస్థలు ఎల్‌నినో దుష్ఫలితాలపై విస్తృతంగా ప్రచారంనిర్వహించాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా యువతను ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలి. ద ఈ నిని ప్రజా ఉద్యమంగా దిశా నిర్దేశం చేయాలి. అన్ని పర్యావరణ పరిరక్షణ సంస్థలు, వ్యక్తులు ఒక ఉద్యమంలా ఐక్యంగా పనిచేయడం ద్వారా ధరిత్రిని కాపాడుకోవాలి. ఈ క్రమంలో తక్షణంగా ప్రస్తుత విపత్తును తట్టుకునే కార్యాచరణకు రంగం సిద్ధం చేయాలి. కేంద్రం తక్షణమే రాష్ట్రాలతో సంప్రతింపులు జరిపి వ్యయసాయ స ంక్షోభ నివారణకు చర్యలు తీసుకోవాలి. తాగునీటి సమస్యపైనా చర్చించాలి.

## తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ సింగరేణి

మొదటిపేజీ తరువాయి..

బాధిత కుటుంబాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ఉద్యోగాలు సాధించిన యువత క్రమశిక్షణతో పనిచేసి సింగరేణి పురోభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సింగరేణిని మరింత లాభాల బాటలో నడిపించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటూనే, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కార్మిక కుటుంబాల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు విఠల్), స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్యేలు మకాన్ సింగ్ రాజ్ ఠాకూర్, గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణతో పాటు సింగరేణి ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మిక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## తృణమూల్ పార్టీలో కొనసాగుతున్న సంక్షోభం

మొదటిపేజీ తరువాయి..

మంత్రి భూపేంద్ర యాదవ్‌ను ఆయన నివాసంలో కలిశారు. 19 మంది ఎంపీలతో కలిసి తమను ప్రత్యేక గ్రూపుగా గుర్తించాలని కోరేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను సోమవారంనాడు కలుసుకోనున్నట్టు రెబల్స్ గ్రూప్ ప్రకటించిన నేపథ్యంలో సుదీప్ బందోపాధ్యాయ్ ఆ గ్రూపులో కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. జూన్ 8 నుంచి టీఎంసీ అసమ్మతి ఎంపీల సంతకాల సేకరణ చేపట్టామని, 19 ఎంపీలు సంతకాలు చేశారని రెబల్ ఎంపీ చంద్ర బర్మ బసునియా వెల్లడించారు. ఇప్పటికే ఒకసారి స్పీకర్‌ను కలిసిన తాము ఈనెల 15న మరోసారి కలిసి తమ గ్రూపునే నిజమైన టీఎంసీగా గుర్తించాలని కోరనున్నట్టు చెప్పారు. ఓంబిర్లాను కలవడానికి ముందు టీఎంసీ రెబల్స్ న్యూఢిల్లీలో సమావేశం అవుతారని, అందులో పాల్గొనేందుకు 20 మంది ఎంపీలు న్యూఢిల్లీ చేరుకుంటారని అసమ్మతి వర్గ నేత ఒకరు చెప్పారు. కాగా, తిరుగుబాటు వర్గం వాదనను టీఎంసీ తోసిపుచ్చింది. వారి వాదనకు ఎలాంటి చట్టబద్ధత లేదని పార్టీ ఎంపీ మహువా మొయిత్ర తెలిపారు. పార్టీలో చీలిక ప్రొవిజన్‌ను రాజ్యాంగంలోని 91వ సవరణ తొలగించినట్టు చెప్పారు. 19 మంది 'ద్రోహులు' పార్టీకి రాజీనామా చేసి, బీజేపీ టిక్కెట్‌పై పోటీ చేయాలని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మహువా మొయిత్ర పేర్కొన్నారు. 'ఆపరేషన్ లోటస్' పేరుతో ఫిరాయింపులకు బీజేపీ వ్యూహరచన చేసిందని, పార్టీని చీల్చాలనే ప్రయత్నం ఏమాత్రం సఫలం కాదని టీఎంసీ మరో ఎంపీ కీర్తి ఆజాద్ అన్నారు. ఇదిలావుంటే టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఎవరికీ గౌరవం ఇవ్వడం లేదని, ఆయన కావాలో, తాను కావాలో తేల్చుకోండంటూ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి అల్టిమేటం ఇచ్చిన ఆ పార్టీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ శనివారంనాడు యూటర్న్ తీసుకున్నారు. 'అభిషేక్ నా కొడుకుతో సమానం. పిల్లలు ఏదైనా తప్పు చేస్తే క్షమించే గుణం తండ్రికి ఉంటుంది' అని అన్నారు. సంతకాల ఫోర్జరీ కోసులో అభిషేక్ తరఫున కల్యాణ్ బెనర్జీ వాదిస్తున్నారు. ఈ కేసులో అరెస్టు నుంచి అభిషేక్ బెనర్జీకి హైకోర్టు తాత్కాలిక రక్షణ ఇచ్చింది. అయితే ఈ కేసులో కల్యాణ్ బెనర్జీ స్థానంలో మరొక లాయర్ వచ్చి చేరడం ఆయన ఆగ్రహానికి కారణమైంది. అభిషేక్ అహంకారిగా మారిపోయాడని, ఎవరినీ గౌరవించడం లేదని, అభిషేక్ లేకుండా పార్టీ నడవదని మమతా బెనర్జీ భావిస్తే తాను పార్టీ నుంచి తప్పుకుంటానని ఆయన హెచ్చరించారు. దీనిపై అభిషేక్ ఆచితూచి స్పందించారు. కల్యాణ్ బెనర్జీ తనకంటే పెద్దవారని, ఆయన తన అభిప్రాయాలను చెప్పడంలో తప్పులేదని, చిన్నప్పటి నుంచి తనను ఆయన చూశారని, ఆయన గురించి తాను ఏమీ మాట్లాడలేనని అన్నారు. ఈ క్రమంలో అభిషేక్ తన కుమారుడి లాంటివాడని కల్యాణ్ బెనర్జీ ప్రకటించడంతో టీఎంసీ అధినాయకత్వం ఊపిరి పీల్చుకుంది. కాగా,



కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం కానుందంటూ కొందరు చేస్తున్న ఊహాగానాలను కల్యాణ్ బెనర్జీ శనివారంనాడు తోసిపుచ్చారు. కాంగ్రెస్‌లో టీఎంసీ కలవబోవడం లేదని చెప్పారు. రెబల్ ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌ను కలుస్తారంటూ వస్తున్న వార్తలపై సూచిగా స్పందించారు. 'వాళ్లు ఏమి చేయాలనుకుంటే అది చేయవచ్చు. బీజేపీ గొడుకు కింద పనిచేయాలను కుంటున్నారు. ఇదంతా ఓ కుట్ర. నియోజకవర్గాల అభివృద్ధి కోసమే బీజేపీతో పనిచేయాలనుకుంటున్నట్టు చెబుతున్నారు. తమ నియోజకవర్గాలకు ఒక్కసారి కూడా వెళ్లని వాళ్లు ప్రజలకు చేసేదేముంటుంది? బెంగాల్‌లో ప్రజాస్వామ్యం పీకనొక్కేసారు. గత నెలరోజుల్లో ఎలాంటి అభివృద్ధి చేశారు? మమ్మల్ని బీజేపీ వేధిస్తోంది, పోలీసులు వేధిస్తున్నారు. ఇలాంటి పరిస్థితి గతంలో ఏ విపక్షానికి రాలేదు. 19 మంది ఎంపీలు వెళ్లిపోవాలనుకున్నా వాళ్లను బీజేపీ చేర్చుకోదఅని కల్యాణ్ బెనర్జీ అన్నారు.

## పశ్చిమాసియాలో శాంతి దిశగా కీలక అడుగులు



మొదటిపేజీ తరువాయి..

ఎలక్ట్రానిక్ సంతకాలు, వచ్చే వారమే సాంకేతిక స్థాయి చర్చలు జరుగుతాయి" అని పాకిస్థాన్ పీఎం పేర్కొన్నారు. ఈ క్రమంలోనే చర్చల సమయంలో ఎంతో సహకరించిన అమెరికా- ఇరాన్ ప్రభుత్వాలకు షరీఫ్ కృతజ్ఞతలు తెలిపారు. మద్దతు ఇచ్చిన పశ్చిమాసియాలోని ఇతర దేశాలకు



కూడా ధన్యవాదాలు చెప్పారు. దీర్ఘకాలిక శాంతి దిశగా ఈ చారిత్రక ఒప్పందం బలమైన పునాది వేస్తుందని విశ్వసిస్తున్నట్లు వెల్లడించారు. షరీఫ్ ప్రకటనకు ఒకరోజు ముందుగా ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీకూడా ఈ ఒప్పందం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఇస్లామాబాద్ అవగాహనా ఒప్పందం ఇంతకుముందెన్నడూ లేనంత దగ్గరలో ఉంది. తుది ఒప్పందం పూర్తయ్యే వరకు మీడియా ఊహాగానాలన్నింటికీ దూరంగా ఉండాలి' అని చెప్పారు. అరాగ్చీ పోస్ట్‌ను యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ కూడా తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేయడం విశేషం.అయితే ఇక్కడ ఒప్పందం తుది దశకు చేరుకుంటుందన్న తరుణంలోనే ఇరాన్‌పై ట్రంప్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఇరాన్ మీడియా కథనాల్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఇరాన్ మీడియా ప్రకటనలకు, చర్చల్లో అంగీకరించిన అంశాలకు సంబంధం లేదని వ్యాఖ్యానించారు. ఒప్పందం విషయంలో ఇరాన్ ఏ మాత్రం నిజాయతీగా వ్యవహరించడం లేదన్నారు. వారితో వ్యవహరించడం చాలా కష్టం అని, వెంటనే తమ వైఖరి మార్చుకోవాల్సిన అవసరం ఉందని ట్రంప్ హెచ్చరించారు. ఒప్పందంలోని విషయాల్ని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ వెల్లడించారు. ఇరాన్ ఓడరేవులపై అమెరికా విధించిన దిగ్బంధనాన్ని ఎత్తి వేయడం సహా హర్మూజ్ జలసంధి నిర్వహణలో పలు కీలక మార్పులు వంటివి ప్రతిపాదిత ఒప్పందంలో ఉన్నట్లు తెలిపారు. ఇదే సమయంలో ఇరాన్ వద్ద ఉన్నటువంటి యురేనియం అంశాన్ని కూడా చర్చల్లో పరిష్కరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రాథమిక అవగాహనా ఒప్పందంలో కొన్ని నిబంధనలపై వారాలుగా నిలిచిపోయిన చర్చల అనంతరం ఇటీవల ఇరాన్, అమెరికా తాము ఒప్పందానికి చేరువవుతున్నట్లు సంకేతాలు ఇచ్చాయి. కానీ అన్ని అంశాలపై పూర్తి స్థాయిలో ఇరు వర్గాల అంగీకారం కుదిరే వరకు ఒప్పందం ఖరారైందని చెప్పలేమని ఇరాన్ స్పష్టం చేసింది. ఇటు ఒప్పందానికి చేరువైనట్లు ప్రకటనలు వస్తుండగా మరోవైపు హర్మూజ్ జలసంధిలో శనివారం వాణిజ్య నౌకల్ని లక్ష్యంగా చేసుకున్న పలు ఇరాన్ డ్రోన్లను అమెరికా కూల్చివేసినట్లుగా ప్రకటించడం ఆందోళనలు రేకెత్తిస్తోంది.

## ఎప్పటికీ అణ్వాయుధాలు తయారు చేయం

మొదటిపేజీ తరువాయి..

సాధించినట్లు ట్రంప్ ప్రభుత్వానికి చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. ప్రతిపాదిత ఒప్పందం ప్రకారం అణ్వాయుధాలను ఎప్పటికీ అభివృద్ధి, కొనుగోలు చేయకూడదని ఇరాన్ అంగీకరించిందని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యంత ప్రాధాన్యంగా భావించిన అంశాల్లో ఇదొకటని పేర్కొన్నారు. ఈ హామీ కేవలం మాటలకే పరిమితం కాకుండా, కఠిన తనిఖీలు, నిరంతర పర్యవేక్షణ, ధ్రువీకరణ వ్యవస్థలతో అమలవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ తన బాధ్యతలను నిజంగా నిర్వర్తిస్తోందని నిర్ధరణ అయిన తర్వాత మాత్రమే ఒప్పందం కింద ప్రయోజనాలు అందుతాయని వివరించారు. ప్రతిపాదిత ఒప్పందంలో భాగంగా బాగా శుద్ధి చేసిన అణు పదార్థాలను పూర్తిగా తొలగించేందుకు ఇరాన్ అంగీకరించినట్లు అమెరికా అధికారి తెలిపారు. అలాగే అణ్వాయుధాల తయారీకి దోహదపడే అణు కేంద్రాలను నిర్వీర్యం చేసే అంశంపై కూడా చర్చలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అయితే ఈ ప్రక్రియకు సంబంధించిన సాంకేతిక అంశాలపై ఇంకా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. అయినప్పటికీ, ఇరాన్ భవిష్యత్తులో అణ్వాయుధాలను అభివృద్ధి చేయకుండా నిరోధించే దిశగా ఇది అత్యంత కీలకమైన తొలి అడుగుగా అభివర్ణించారు.ఒప్పందాన్ని అత్యంత జాగ్రత్తగా రూపొందించామని అమెరికా అధికారి తెలిపారు. ఇరాన్ తన వాగ్దానాలను నెరవేర్చకుండానే ఎలాంటి ప్రయోజనాలు పొందకుండా వ్యవస్థను రూపొందించామని పేర్కొన్నారు. అమెరికా ప్రయోజనాలు, భద్రతా లక్ష్యాలు నెరవేరిన తర్వాత మాత్రమే ఇరాన్‌కు ఆర్థిక రాయితీలు, ఆంక్షల సడలింపులు అమలులోకి వస్తాయని స్పష్టం చేశారు. ఇరాన్ తన బాధ్యతలను అమలు చేసిన మేరకే ప్రయోజనాలు పొందేలా ఒప్పందం నిర్మాణం ఉందన్నారు. మరోవైపు హర్మూజ్ జలసంధిలో భారతీయ వాణిజ్య నౌకపై దాడి విషయమై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇండియాలోని ఇరాన్ రాయబార కార్యాలయం తీవ్రంగా ఖండించింది. ట్రంప్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవి మాత్రమే కాదని, అమెరికా దళాలు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఆడుతున్న నాకటంగా అభివర్ణించింది. భారతీయ నావికులు ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకపై అమెరికా సైన్యమే దాడులు చేసిందని ఎంబసీ పేర్కొంది. ఈ దాడుల నుంచి ప్రపంచ దేశాల దృష్టిని మళ్లించడానికే వాషింగ్టన్ ఇరాన్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఇరాన్ రాయబార కార్యాలయం పేర్కొంది. భారత్‌లోని ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ రాయబార కార్యాలయం శనివారం అధికారికంగా ఒక సుదీర్ఘ ప్రకటనను విడుదల చేసింది. గడిచిన వారం రోజులుగా అమెరికా దళాలు అంతర్జాతీయ సముద్ర చట్టాలను తుంగలో తొక్కి, మూడు భారతీయ నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించాయని ఇరాన్ వెల్లడించింది. ఈ దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మరణించారని, ఇందుకు అమెరికా పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేసింది. అమెరికా చర్యలు అత్యంత క్రూరమైనవిగా ఇరాన్ అభివర్ణించింది. అలాగే, అమెరికా- ఇరాన్ దేశాల మధ్య కుదరబోయే ప్రాథమిక అవగాహన ఒప్పందంపై ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పందించారు. ఈ ఒప్పందంలో అణు కార్యక్రమం, ఇరాన్‌పై ఆంక్షల తొలగింపు, హర్మూజ్ జలసంధి హోదాతో సహా పలు కీలక అంశాలు ఉంటాయని చెప్పారు. ఈ ఒప్పందం రెండు దశల్లో ఉంటుందని, మొదటి దశలో అణు అంశాలపై ఎటువంటి చర్చలు జరగలేదని, వాటిని రెండో దశకు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. ఈ అవగాహన ఒప్పందంలోని నిబంధనలను నెరవేర్చకపోతే, తుది ఒప్పందంపై సంతకాలు చేయబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ ఒప్పందంలో మొదటగా ప్రస్తావించిన అంశం ఏమిటంటే అమెరికా విధిస్తున్న నౌకాదళ దిగ్బంధనాన్ని ఎత్తివేయడం అని అరాగ్చీ స్పష్టం చేశారు. అలాగే, హర్మూజ్ గుండా వెళ్లే నౌకల నుంచి టోల్ వసూలుపై కూడా అరాగ్చీ స్పందించారు. అంతర్జాతీయ చట్టాల ప్రకారం, హర్మూజ్ జలసంధి గుండా వెళ్లే నౌకల నుంచి టోల్ వసూలు చేయడం సాధ్యం కాదని, కానీ సేవా రుసుములను వసూలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఇరాన్‌కు నష్టపరిహారం చెల్లించే ప్రణాళిక కూడా ఒప్పందంలో ఉందన్నారు. హర్మూజ్ జలసంధి భవిష్యత్తు గతంలోలా ఉండబోదన్నారు. దీని నిర్వహణపై ఇరాన్, ఒమన్ దేశాలు త్వరలోనే ఒక ఉమ్మడి ప్రకటనను విడుదల చేస్తాయని ఆయన సూచించారు. అమెరికా దాడులపై ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ స్పందించారు.

## ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు

మొదటిపేజీ తరువాయి..

శనివారం ప్రధాని ప్రత్యేక విమానంలో బయల్దేరి వెళ్లారు. 1993 తర్వాత భారత ప్రధాని స్లోవేకియాలో పర్యటించనుండటం ఇదే మొదటిసారి. 14, 15 తేదీల్లో మోదీ స్లోవేకియాలో పర్యటిస్తారు. అక్కడి అధ్యక్షుడు పీటర్ పల్లెగ్రినితోపాటు ప్రధాని రాబర్ట్ ఫికోతో సమావేశమవుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించి, పలు ఒప్పందాలు కుదుర్చుకుంటారు. అనంతరం ఫ్రాన్స్ చేరుకుంటారు.




16, 17 తేదీల్లో ఫ్రాన్స్‌లోని ఈవియన్‌లో ఉంటారు. అక్కడ జరిగే జీ7 దేశాల సదస్సుకు హాజరవుతారు. ఈ సదస్సుకు విదేశీ నేతలు, ప్రతినిధులు హాజరవుతారు. వారితో దక్షిణాది ప్రపంచం గురించి చర్చిస్తామని మోదీ తెలిపారు. అనంతరం 18వ తేదీన ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌లో జరిగే వివాటెక్ 2026 సదస్సులో పాల్గొంటారు.

## తదుపరి ఆర్మీచీఫ్‌గా జనరల్ ధీరజ్ సేథ్

మొదటిపేజీ తరువాయి..

పదవీకాలం 2028 ఆగస్టు 31 వరకు కొనసాగనుంది. నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఖడక్వాస్లా పూర్వ విద్యార్థి అయిన ధీరజ్ సేథ్ 1986లో భారత సైన్యంలో చేరారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు సైన్యంలో వివిధ హోదాల్లో పని చేశారు. ధీరజ్ సేథ్ దక్షిణ




కమాండ్, దక్షిణ పశ్చిమ కమాండ్‌లకు సారథ్యం వహించడంతో పాటు, ఆర్మీ ప్రధాన కార్యాలయం లోనూ కీలక పదవులు చేపట్టారు. సైన్యంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయనకు పరమ్ విశిష్ట సేవా మెడల్ , ఉత్తమ్ యుద్ధ సేవా మెడల్, అతి విశిష్ట సేవా మెడల్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి.

## పాస్ పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీస్ భేష్

మొదటిపేజీ తరువాయి..

పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో అత్యుత్తమ పనితీరుకు గాను తెలంగాణ పోలీస్ శాఖకు ఈ అవార్డు లభించింది. ఈ మేరకు తెలంగాణ పోలీస్ శాఖను కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎంపిక చేసింది. ఈ అవార్డును అందుకోవాల్సిందిగా డీజీపీ సీవీ ఆనంద్‌కు విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక ఆహ్వానం పంపింది. జూన్ 19న న్యూఢిల్లీలో డీజీపీ ఈ అవార్డును అందుకోనున్నారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జయశంకర్ చేతుల మీదుగా పురస్కార ప్రదానం జరుగనుంది. వేగవంతమైన, పారదర్శకమైన పోలీసు ధ్రువీకరణ సేవలకే ఈ గుర్తింపు లభించింది. సాంకేతిక ఆధారిత వెరిఫికేషన్ విధానం.. తెలంగాణ పోలీసులకు జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టింది. ప్రజా కేంద్రిత సేవలు, సమర్థవంతమైన పనితీరుకు మరో నిదర్శనంగా ఈ అవార్డు నిలిచింది. ఈ ఘనత దేశవ్యాప్తంగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచింది. భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలకు ఈ అవార్డు ప్రేరణగా నిలవనుంది.






## హైదరాబాద్‌లో భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి..

రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, లోతట్టు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ముందస్తుగానే అత్యవసర బృందాలను మోహరించాలని ఆదేశించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్, హైడ్రా, విద్యుత్ శాఖ, వాటర్ బోర్డ్ సహా ఇతర అన్ని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. ఈ క్రమంలోనే చీఫ్ సెక్రటరీ, డీజీపీ, స్పెషల్ సీఎస్‌లతో పాటు నగరానికి చెందిన సీనియర్ అధికారులందరితో యుద్ధ ప్రాతిపదికన సమీక్షలు నిర్వహించి, తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

**LOST OF DOCUMENT**

I, **Chakali Venkatesh, S/o. Chakali Sangaiah,** R/o: H.No.7-1-10, Ferozguda, Balanagar, Hyderabad-500011, bearing Aadhaar No.7942-4633-9754, do hereby solemnly affirm that, I have lost my original sale deed bearing document **No.2794/2023**, registered on 05th August, 2003 at Sub-Registrar Office Balanagar, Medchal-Malkajgiri District. Admeasuring 67.00 Square Yards or 56.00 Square Meters (Out of 78.00 Square Yards), having built-up area of 200.00 Sft. (ACC), situated at Phulbagh Colony, Ferozguda Village, Balanagar Mandal. It is hereby cautioned not to involve in any transaction with the above said document, anyone who finds may return it to the below mentioned.

**Sd/-**
**Chakali Venkatesh**
**(Mob): 099514 26343**

## పరామర్శ



**సోనాల, జూన్ 13 (ప్రజాజ్యోతి) :** సోనాల మండల ఎమ్మార్వో మల్లేష్ గారి మాతృమూర్తి అంకుల్ల ఆశమ్మ మరణించడంతో, శనివారం మావల గ్రామంలో వారి కుటుంబాన్ని పలువురు సోనాల నాయకులు మరియు అధికారులు పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోనాల మండల కన్వీనర్ గాజుల పోతన్న, సీనియర్ నాయకులు కసిరే పోతన్న, మరియు ఆర్ ఐ శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత పి నర్సారెడ్డి విగ్రహానికి మంత్రి జూపల్లి కృష్ణారెడ్డి ఘన నివాళి



**ఖానాపూర్ జూన్ 13 (ప్రజా జ్యోతి) :** దివంగత మాజీ కాంగ్రెస్ నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నిర్మల్ కు చెందిన పి నర్సారెడ్డి విగ్రహానికి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం నిర్మల్ పట్టణంలో విగ్రహాన్ని నిర్మల్ జిల్లా పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జుపటేల్ నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి రాజేశ్వర్ నిర్మల్ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీహరి రావు తదితరులు పాల్గొని నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీతో పాటు నిర్మల్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంత్రిగా ఎంపీగా చేసిన సేవలను కొనియాడారు.

## వసతి గృహాల్లో దోమల మందు పిచికారీ

**- డెంగ్యూ, మలేరియా నివారణకు ప్రత్యేక చర్యలు**



**ఆసిఫాబాద్ జూన్ 13 ప్రజా జ్యోతి :** విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు వాంకిడి మండలంలోని పలు వసతి గృహాల్లో ప్రత్యేకంగా దోమల నివారణ మందు పిచికారీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని బంబార ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, వాంకిడి కేజీబీవీ, ఎస్సీ, బీసీ, గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలల ఆవరణలో ఏసీఎం 5 శాతం దోమల నివారణ మందును పిచికారీ చేశారు. ఈ కార్యక్రమాన్ని వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రి హెచ్ఈఓ రవిదాస్ ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమాన్ని పరిశీలించిన గ్రామ సర్పంచ్ బెండారే కృష్ణాజీ మాట్లాడుతూ, దోమల నివారణకు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, మురుగు కాల్వల వద్ద మందు పిచికారీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సునంద, ఆశా వర్కర్ లక్ష్మీ, వసతి గృహాల సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వారానికి ఒకసారి 'డ్రై డే' పాటించడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని ప్రజలకు సూచించారు.

## వసతి గృహాల్లో దోమల మందు పిచికారీ

డెంగ్యూ, మలేరియా నివారణకు ప్రత్యేక చర్యలు



**ఆసిఫాబాద్ జూన్ 13 ప్రజా జ్యోతి :** విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు వాంకిడి మండలంలోని పలు వసతి గృహాల్లో ప్రత్యేకంగా దోమల నివారణ మందు పిచికారీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని బంబార ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, వాంకిడి కేజీబీవీ, ఎస్సీ, బీసీ, గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలల ఆవరణలో ఏసీఎం 5 శాతం దోమల నివారణ మందును పిచికారీ చేశారు. ఈ కార్యక్రమాన్ని వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రి హెచ్ఈఓ రవిదాస్ ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమాన్ని పరిశీలించిన గ్రామ సర్పంచ్ బెండారే కృష్ణాజీ మాట్లాడుతూ, దోమల నివారణకు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, మురుగు కాల్వల వద్ద మందు పిచికారీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సునంద, ఆశా వర్కర్ లక్ష్మీ, వసతి గృహాల సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వారానికి ఒకసారి 'డ్రై డే' పాటించడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని ప్రజలకు సూచించారు.

## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

**- బ్రిడ్జిలు, బీటీ రోడ్డు సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి**

**- సీఎం, డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తామన్న ప్రేమ్ సాగర్ రావు**



**ఆసిఫాబాద్ జూన్ 13 ప్రజా జ్యోతి :** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారిని శనివారం వారి నివాసంలో జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. కెరమెరి మండలంలోని ఆనార్పల్లి, లక్మాపూర్ గ్రామాల వద్ద అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిల నిర్మాణం, ఉమ్రి క్రాస్ రోడ్ నుండి పరండోలి తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ఉన్న అటవీ అడ్డంకులను తొలగించాలని వినతిపత్రంలో కోరారు. ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, బ్రిడ్జిలు, రోడ్డు సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ ముందుంటానని ఆయన తెలిపారు.

# మేము ఎవరి భూమిని కబ్జా చేయలేదు




**జన్నారం, జూన్ 13 (ప్రజాజ్యోతి) :** జన్నారం శివారులో ఉన్న సర్వే నెంబర్ 79 లో గల 35 గుంటల భూమిని పెంద్రం సురేష్ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేశామని, మేము ఎవరు భూమిని కబ్జా చేయలేదని పట్టదారులు ధ్యావరశెట్టి శ్రీధర్,ఉత్తూరి ప్రభాకర్ లు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో

### తప్పుదోవ పట్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి

వారు మాట్లాడుతూ జన్నారం శివారులో ఉన్న సర్వే నెంబర్ 79లో గల 35 గుంటల భూమిని పెంద్రం సురేష్ అనే వ్యక్తి వద్ద 2021 లో కొనుగోలు చేశామని, కొనుగోలు చేసి ఇప్పటికే ఐదు సంవత్సరాలు గడిచింది. మా అవసర నిమిత్తం ఇట్టి భూమిని అమ్మే సమయంలో సోయం లక్ష్మణ్, సోయం పారుబాయి లు భూమికి సంబంధించిన ఎలాంటి కాగితాలు లేకుండా ఆ భూమి మాది అని పాషా, ప్రసాద్, వాజిద్, పెంద్రం రాజేశ్వర్,కొత్నాక మనోజ్, కోవ విజయ్ ల ప్రోద్బలంతో మమ్మల్ని ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా మా స్థలంలో జెండాలు పాదారు అంతేకాకుండా అనవసరమైన ర్యాలీ నిర్వహించి మా పరువు ప్రతిష్టకు భంగం కలిగించి, భూమి అమ్ముడుపోకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. సర్వే నెంబర్ 79లో ఉన్న 35 గుంటల భూమిని న్యాయనిపుణుల సలహాతో సర్వేనెంబర్ 80 లో పట్టా బదులు చేసుకొని భూమిని పొజిషన్లో సరి చేసుకున్నాము. అంతేతప్ప మేము ఆదివాసీల భూమిని ఆక్రమించుకోలేదని, మా భూమిలో పాతిన జండాలను తొలగించి, ఈనెల 10వ తేదీన ర్యాలీకి ప్రోత్సహించిన వ్యక్తులపై చట్టరీ చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని పట్టాదారులు ధ్యావరశెట్టి శ్రీధర్,ఉత్తూరి ప్రభాకర్ లు కోరారు.

# రూ.70 కోట్లతో గూడెంగుట్ట ఆలయ పునరాభివృద్ధి

**- శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క - మంత్రులు, ఎమ్మెల్యేలకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం**

**- రాష్ట్రంలో దేవాలయాల పునర్నిర్మాణానికి రూ.2,216 కోట్లు మంజూరు - బాసర-భద్రాచలం గోదావరి కారిడార్‌కు రూ.802 కోట్లు**






**దండేపల్లి, జూన్ 13 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గూడెంగుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ సమగ్ర అభివృద్ధి పనులకు శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పట్నం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. దాదాపు రూ.70 కోట్ల భారీ నిధులతో గూడెంగుట్ట ఆలయాన్ని సర్వాంగ సుందరంగా, అద్భుతంగా తీర్చిదిద్దబోతున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో ఆధ్యాత్మికతతో పాటు విద్య, వైద్య, వ్యవసాయ రంగాల ప్రగతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, ఎమ్మెల్యేలు రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ రావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**పూర్ణకుంభ స్వాగతం.. స్వామివారి దర్శనం..** ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు ఆలయ అర్చకులు, అధికారులు వేదమంత్రాల నడుమ 'పూర్ణకుంభం'తో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ సత్యనారాయణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు డిప్యూటీ సీఎం, మంత్రులు, ప్రజాప్రతినిధులకు తీర్థప్రసాదాలు అందించి, శేషవస్త్రాలతో సత్కరించి వేదాశీర్వచనం చేశారు.

**ఆలయ నమూనాల పరిశీలన :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు గూడెంగుట్ట ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన సమగ్ర ప్రణాళిక (మాస్టర్ ప్లాన్), భవిష్యత్ నమూనాలు మరియు నిర్మాణ చిత్రపటాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలకు క్షుణ్ణంగా వివరించారు. భక్తులకు కల్పించబోయే అధునాతన వసతులు, ఆలయ శిల్పకళా వైశిష్ట్యం గురించి తెలియజేశారు.

**మాట ఇస్తే తప్పని ప్రభుత్వం.. 37 రోజుల్లోనే నిధులు!**

అనంతరం జరిగిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర పూర్తయిన మూడేళ్ల సందర్భంగా పిప్పిరిలో నిర్వహించిన సభలో గూడెంగుట్ట ఆలయ అభివృద్ధి ప్రస్తావన వచ్చిందని గుర్తు చేశారు. ఆ సభ జరిగిన కేవలం 37 రోజుల్లోనే నిధులు మంజూరు చేసి, ఈరోజు శంకుస్థాపన నిర్వహించడం ప్రజాప్రభుత్వ వేగానికి, నిబద్ధతకు నిదర్శనమన్నారు.

**రెండున్నరేళ్లలోనే ఆధ్యాత్మిక పురోగతి :** కేవలం రెండున్నర ఏళ్ల స్వల్ప కాలంలోనే ఆధ్యాత్మిక, సామాజిక రంగాల పురోగతికి ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలను డిప్యూటీ సీఎం వివరించారు.

**ఆలయాల పునరుద్ధరణ :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాల అభివృద్ధి కోసం ఈ రెండున్నరేళ్లలోనే ప్రభుత్వం రూ.2,216 కోట్లు మంజూరు చేసిందనారు.రాబోయే గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని భక్తులకు అవసరమైన వసతులు, ఘాట్ల నిర్మాణం కోసం ప్రభుత్వం మరో రూ.1,000 కోట్లను కేటాయించిందన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ఆలయాలపై ప్రత్యేక దృష్టి సారించాం. బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న పుణ్యక్షేత్రాల అభివృద్ధి, సుందరీకరణ కోసం రూ.802 కోట్లు కేటాయించి పనులను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు.

**లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.74 కోట్లు.. వ్యవసాయానికి ప్రాణం :** ఆధ్యాత్మికతతో పాటు ఈ ప్రాంత ప్రజల జీవనాధారమైన వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందులో భాగంగా గూడెంగుట్ట పరిధిలోని లిఫ్ట్ ఇరిగేషన్ (ఎత్తిపోతల పథకం) పునరుద్ధరణ పనుల కోసం రూ.74 కోట్లు కేటాయించి, శంకుస్థాపన చేసుకోవడం శుభపరిణామన్నారు.

**ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావుపై ప్రశంసలు :** మంచిర్యాల నియోజకవర్గంలో విద్య, వైద్యం, ఆధ్యాత్మికత, సాగునీటి రంగాల అభివృద్ధికి బహుముఖ వ్యూహంతో ప్రణాళికాబద్ధంగా పని చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావును భట్టి విక్రమార్క మనస్ఫూర్తిగా అభినందించారు. నిరంతరం ప్రజల కోసం శ్రమించడమే ప్రజాప్రతినిధి బాధ్యత అని ఆయన నిరూపిస్తున్నారన్నారు. మంచిర్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి కూడా ఆయన పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి పనిచేస్తున్నారని కొనియాడారు. గూడెంగుట్ట ఆలయ పునర్నిర్మాణ పనులను అత్యంత వేగంగా పూర్తి చేసి, రాబోయే రోజుల్లో జరిగే ప్రారంభోత్సవ మహోత్సవంలో కూడా మనమందరం ఇదే ఉత్సాహంతో పాల్గొందామని పిలుపునిచ్చారు.

# విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి

**- పాత ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని డిమాండ్**

**- 16న కాగజ్‌నగర్‌లో వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ జయప్రదం చేయాలి**



**ఆసిఫాబాద్ జూన్ 13 ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి ప్రయత్నిస్తున్న విబిజి రాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పాత విధానంలో కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం రెబ్బెన మండలం రాంపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, కొత్త చట్టంతో గ్రామీణ ప్రాంతాల్లో పనులు తగ్గి కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలకు అనుగుణంగా రోజుకు కనీసం రూ.600 కూలి చెల్లించాలని, కేంద్రం 90 శాతం నిధులను నేరుగా విడుదల చేయాలని కోరారు. రోజుకు రెండుసార్లు ఫోటోలు తీసే విధానం రద్దు చేయాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, పనిస్థలాల్లో తాగునీరు, టెంట్లు, ప్రథమ చికిత్స సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16న కాగజ్‌నగర్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో జిల్లా ప్రథమ మహాసభలు జరుగుతాయని, వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పురుషోత్తం, బొర్కుట్ రాజేందర్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

**- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా - దండేపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ**



**దండేపల్లి, జూన్ 13 (ప్రజాజ్యోతి) :** పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ (సీపీ) అంబర్ కిషోర్ ఝా సూచించారు. శనివారం మంచిర్యాల జోన్ పరిధిలోని దండేపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రిసెప్షన్, ఐటీ విభాగం, సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ నిర్వహణ రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలను ఎస్ఐ రాజవర్ధన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. స్టేషన్లలో '5ఎస్' విధానాన్ని పక్కాగా అమలు చేయాలని, సిబ్బందికి వర్టికల్ వారీగా బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే బాధితులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. క్రైమ్ వాహనాలు, కేసు ప్రాపర్టీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని స్పష్టం చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.

## పండితులు నిమ్మగడ్డ శివప్రసాద్ శర్మ (పంతులు)మృతి



**ఖానాపూర్ జూన్ 13 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్‌కు చెందిన ఆధ్యాత్మికవేత్త అర్చకులు పురోహితులు పండితులు నిమ్మగడ్డ శివప్రసాద్ శర్మ (పంతులు)శుక్రవారం రాత్రి మృతి చెందారు గత అర్ధ శతాబ్ద కాలంగా వివిధ ఆలయాల్లో అర్చకులుగా పురోహితులుగా పనిచేసి ప్రజల మన్ననలు పొందిన శివప్రసాద్ పంతులు మృతి తీరని లోటని పలువు అన్నారు శ్రీరామ్ నగర్‌లో గల అతి పురాతన మహదేవ అన్నపూర్ణ ఆలయ అర్చకులుగా సీతారామచంద్ర ఆంజనేయ స్వామి ఆలయ అర్చకులుగా సేవలను అందించి పట్టణంతో పాటు పల్లె ప్రాంతాల్లో పల్లె ప్రాంతాల్లో శుభ,అశుభ కార్యక్రమాలకు పౌరోహిత్యం వహించారు ఈయనకు ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు కాగా ముగ్గురు కుమారులు నిమ్మగడ్డ నాగరాజు శర్మ సుధాకర శర్మ,శ్రీనివాస శర్మలు ఆలయ అర్చకులుగా కొనసాగడం విశేషం పెద్ద కుమార్తె కుమారులు సైతం ఖానాపూర్ పట్టణంలోని వివిధ ఆలయాల్లో అర్చకులుగా వేద పండితులుగా కొనసాగుతూ ఆధ్యాత్మిక చింతన పెంపొందిస్తున్నారు శివప్రసాద్ పంతులు మృతి పట్ల బ్రాహ్మణ, వైష్ణవ, చాత్తాద శ్రీవైష్ణవ సంఘాలతోపాటు అర్చక సంఘాలు పట్టణంలో గల అన్ని ఆలయాల కమిటీలు ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు.

## మంత్రి జూపల్లికి ఆడే గజేందర్ ఘన స్వాగతం



**నేరడిగొండ, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుకు నేరడిగొండ టోల్ ప్లాజా వద్ద ఘన స్వాగతం లభించింది. శనివారం జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేసిన మంత్రికి.. బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావును ఆడే గజేందర్ శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఇంచార్జ్ మంత్రి రాకతో టోల్ ప్లాజా పరిసర ప్రాంతాల్లో కాంగ్రెస్ శ్రేణుల కోలాహలం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆడే గజేందర్ వెంట నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.


## చిన్న బుగ్గారంలో వైద్య శిబిరం



**నేరడిగొండ జూన్ 13 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండల పరిధిలోని చిన్న బుగ్గారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం, వ్యాక్సినేషన్ మరియు హైరిస్క్ గర్భిణీల ( ఏ ఎన్ సి) ఫాలో-అప్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా గ్రామానికి చెందిన రాథోడ్ శివాని రెండవ కాన్పు, 7 నెలల గర్భవతి హైరిస్క్ గర్భిణీకి ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆమెకు హిమోగ్లోబిన్ శాతం 8 గ్రాములు మాత్రమే ఉన్నట్లు గుర్తించిన వైద్య సిబ్బంది, రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం మరియు మందుల వాడకంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. అనంతరం చిన్న పిల్లలకు, గర్భిణీలకు సకాలంలో వేయాల్సిన వ్యాక్సిన్లను పంపిణీ చేశారు. హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (హెచ్ఇఓ) పవార్ రవీందర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, ఏఎన్ఎం సౌందర్య, ఆశా కార్యకర్త స్వాతి తదితరులు పాల్గొని రోగులకు సేవలు అందించారు.

## నిర్మల్ పట్టణంలో ఎల్వీ ప్రసాద్

**- కంటి దావఖాన జిల్లా ఇంచార్జిమంత్రి జూపల్లి తో కలిసి ప్రారంభించిన డిసిసి ఎమ్మెల్యే బొజ్జు పటేల్**




**ఖానాపూర్ జూన్ 13 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లాపట్టణ కేంద్రంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి శ్రీహరి రావు తల్లిదండ్రులు కూచాడి సత్తెమ్మ ప్రకాష్ రావు కంటి పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శనివారం పట్టణంలోని మారమ్మ ఆలయ ప్రాంగణం వద్ద ప్రారంభించారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కాంగ్రెస్ నాయకులు శ్రీహరి రావు ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు. కంటి వైద్యానికి సంబంధించిన పరీక్షలను జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి నాయకులు ఎంబటి రాజేశ్వర్ అప్పల గణేష్ చక్రవర్తి తో పాటు పలువురు కార్యకర్తలు శ్రేయోభిలాషులు అభిమానులు పాల్గొన్నారు

## 15న అర్వపల్లిలో బీఆర్ఎస్ బూత్ ఏజెంట్లు, సభ్యత్వ ఇంచార్జీల సమావేశం

తుంగతుర్తి, జూన్ 13,(ప్రజా జ్యోతి): అర్వపల్లి మండల కేంద్రంలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 15న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అధ్యక్షతన బీఆర్ఎస్ బూత్ లెవెల్ ఏజెంట్లు, డిజిటల్ సభ్యత్వ ఇంచార్జీల సమావేశం నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ



తుంగతుర్తి మండల కమిటీ మాజీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం పార్టీ కార్యాలయం లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అర్వపల్లి మండల కేంద్రంలో నిర్వహించే సమావేశానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి, రాష్ట్ర బీఆర్ఎస్ కార్యదర్శి, సూర్యాపేట జిల్లా ఇన్చార్జి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, నియోజకవర్గ సభ్యత్వ ఇంచార్జీ యలగందుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు.

ప్రతి గ్రామం నుంచి బూత్ ఏజెంట్లు, సభ్యత్వ ఇంచార్జీలు, సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తప్పనిసరిగా పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శిస్తూ, పార్టీ బలోపేతానికి ఈ సమావేశం కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండ గాని రాములు గౌడ్, వెంపటి గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, గోపగాని రమేష్, శ్రీనివాస్,నాగమల్లు వెంకటేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బాండ్ పేపర్ల కొరతతో ప్రజల ఇబ్బందులు




మోత్కూరు, జూన్ 13 (ప్రజా జ్యోతి): మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బాండ్ పేపర్ల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రియల్ ఎస్టేట్ మోత్కూరు మండల అధ్యక్షులు గాదగాని మురళి, ఉపాధ్యక్షులు చోల్లేటి నరేష్ తెలిపారు. శనివారం వారు మోత్కూర్ లో విలేకరులతో మాట్లాడుతూ గత రెండు నెలలుగా బాండ్ పేపర్లు లభించక పోవడంతో తమతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రభుత్వం స్పందించి రూ.10, రూ.20, రూ.50, రూ.100, రూ.500 విలువ గల అన్ని రకాల బాండ్ పేపర్లను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అందుబాటులో ఉంచి బాండ్ పేపర్ల కొరతను తీర్చాలని కోరారు.

## మహిళా నాయకురాలు నామినేషన్ తిరస్కరించడం అత్యంత దురదృష్టకరం

తుంగతుర్తి, జూన్ 13,(ప్రజా జ్యోతి):



మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించడం బీజేపీ రాజకీయ కుట్రలకు పరాకాష్ట అని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. బీజేపీ వరుసగా కుట్రలు చేస్తూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని అడ్డగోలుగా ఖూనీ చేస్తోందని మండిపడ్డారు. మొన్నటి వరకు కేవలం ఓట్ల చోరీకి పాల్పడిన ఆ పార్టీ ఇప్పుడు ఏకంగా సీట్ల చోరీకి కూడా దిగడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమన్నారు. ప్రస్తుతం ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కోల్పోయి, బీజేపీ అనుబంధ సంఘంగా పనిచేస్తోందనే అనుమానాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు. మహిళల గౌరవం గురించి మాట్లాడే మహిళలకు రిజర్వేషన్లు చేయిస్తామని చెప్పి, "బేటి బచావో- బేటి పడావో" అని నినాదించే బిజెపి ఒక మహిళా నాయకురాలి నామినేషన్ ను ఇలా తిరస్కరించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.నిబద్ధత కలిగిన గాంధేయవాది, కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను కుట్రపూరితంగా తిరస్కరించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని విమర్శించారు.

## సింగన్నగూడెం 2బీహెచ్‌కే కాలనీలో పెండింగ్ పనుల పరిశీలన

భువనగిరి, జూన్ 13 (ప్రజా జ్యోతి న్యూస్): భువనగిరి మండలంలోని సింగన్నగూడెం 2బీహెచ్‌కే కాలనీలో కొనసాగుతున్న పెండింగ్ పనులను శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,



స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీలో చేపట్టాల్సిన మౌలిక వసతుల పనులు, తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యాలు, అంతర్గత రహదారుల నిర్మాణం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కాలనీలో నివసించనున్న లబ్ధిదారులకు అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీవాణి రవికుమార్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్ వ్యాపారుల 'ధరల' దందా!

**నిబంధనలు బేఖాతరు. కోదాడ పరిధిలో బహిరంగంగానే దోపిడీ!**

**ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ నిమ్మకు నీరెత్తినట్లున్న అధికారులు**

**తక్షణమే అడ్డుకట్ట వేయకపోతే ప్రజాప్రతినిధులకు,అమాత్యులకు రైతుల ఉసురు తప్పదు**

**తెలుగు రైతు సంఘం' నేత కొల్లు వెంకటేశ్వరరావు తీవ్ర ఆగ్రహం**

కోదాడ రూరల్, జూన్ 13,ప్రజాజ్యోతి: ఫర్టిలైజర్స్ వ్యాపారులు అమాయకపు రైతన్నలను నిలువునా దోచుకుంటున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కోదాడలో ఆయన విలేఖరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్కెట్‌లో ఒక్కో యూరియా బస్తా అసలు ధర రూ. 266.50 పైసలు, అలాగే ఒక్కో డిఏపీ బస్తా ధర రూ. 1,350/- లు మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ ధరకు



అమ్మటం చట్టరీత్యా నేరమని తెలిసినప్పటికీ, నిస్సిగ్గుగా, నిర్భయంగా యూరియా బస్తాను రూ. 470/- లకు, డిఏపీ బస్తాను రూ. 1,650/- ల చొప్పున బహిరంగంగా అమ్ముతూ రైతులను అడ్డగోలుగా దోచుకుంటున్నారని ఆరోపించారు.ఓపక్క ఫర్టిలైజర్స్ డీలర్లు అక్రమంగా దండుకోవడంలో బిజీగా ఉంటే, మరోపక్క స్థానిక ఎమ్మెల్యేలు దండలు వేయించుకోవడంలో బిజీగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. డీలర్లు బహిరంగంగా నేరానికి పాల్పడుతున్నా తమకేమీ పట్టనట్లు, తమకేమీ బాధ్యత లేనట్లు వ్యవహరిస్తూ, ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటున్న అమాత్యులు, అధికారులు సిగ్గుపడాలని మండిపడ్డారు. ఇప్పటికైనా అమాత్యులు, వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, ఫర్టిలైజర్స్ డీలర్ల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల ఉసురు తగిలి ప్రభుత్వాలు పతనం కాక తప్పదని కొల్లు వెంకటేశ్వరరావు హెచ్చరించారు.

## పోలియోను జయించి.. రక్తదానం తో ప్రాణదాతగా మారిన మధుసూదన్

**80 సార్లు రక్తదానం... 7 సార్లు ప్లేట్లెట్స్ దానం**

**వికలాంగత్వం అడ్డుకాదు అని నిరూపించిన చిల్పకుంట్ల యువకుడు**

**ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా సేవామూర్తికి ప్రత్యేక గుర్తింపు**

తుంగతుర్తి, జూన్ 13,(ప్రజా జ్యోతి): పుట్టుకతోనే వికలాంగుడు... చిన్నతనంలో పోలియో బారిన పడ్డాడు. అయినప్పటికీ తన జీవితాన్ని నిరాశకు కాకుండా సేవకు అంకితం చేశాడు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ రక్తదానాన్ని తన జీవిత



ధ్యేయంగా మార్చుకున్నాడు. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బత్తుల మధుసూదన్ నేడు ఎంతోమందికి స్ఫూర్తిదాయక వ్యక్తిగా నిలిచాడు.

బత్తుల ఎల్లయ్య, వెంకటమ్మ దంపతుల కుమారుడైన మధుసూదన్ గత పదేళ్లుగా నిరంతరంగా రక్తదానం చేస్తూ అనేక మంది ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఇప్పటి వరకు 80 సార్లు రక్తదానం చేయడమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వారికి ఏడు సార్లు ప్లేట్లెట్స్ దానం చేసి ప్రాణదాతగా నిలిచాడు. సాధారణంగా వికలాంగత్వం కారణంగా చాలామంది వెనుకడుగు వేస్తుంటే, మధుసూదన్ మాత్రం తన శారీరక పరిమితులను అధిగమించి సేవా మార్గాన్ని ఎంచుకున్నాడు. రక్తం కోసం ఫోన్ వచ్చిన వెంటనే స్పందిస్తూ, అవసరమైన వారికి సహాయం చేయడంలో ఎప్పుడూ ముందుంటాడు. అతని సేవల వల్ల ఎన్నో కుటుంబాల్లో ఆనందం నిండిందని స్థానికులు ప్రశంసిస్తున్నారు. మధుసూదన్ చేస్తున్న సేవలను గుర్తించిన మాతృదేవో-పితృదేవో సంస్థ ఇటీవల ఆయనకు "సేవా రత్న" పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించింది. ఈ పురస్కారం ఆయన సేవా తపనకు నిదర్శనంగా నిలిచింది. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా మధుసూదన్ వంటి వ్యక్తులు సమాజానికి ఆదర్శమని, రక్తదానం ద్వారా మరెందరో ప్రాణాలను కాపాడవచ్చని వైద్యులు, సామాజిక సేవకులు పేర్కొంటున్నారు. వికలాంగత్వం శరీరానికే... సేవ చేయాలనే సంకల్పానికి కాదు. అనే మాటను తన జీవితంతో నిరూపిస్తూ, రక్తదానాన్ని మానవసేవగా భావించి ముందుకు సాగుతున్న మధుసూదన్ నిజంగా యువతకు ఆదర్శప్రాయుడు. అతని సేవా ప్రయాణం మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

### మధుసూదన్ అభిప్రాయం...

పోలియో కారణంగా నేను వికలాంగుడినైనా, సమాజానికి ఉపయోగపడాలనే ఆలోచన ఎప్పుడూ నాలో ఉండేది. రక్తదానం వల్ల ఒకరి ప్రాణం నిలబడితే అంతకంటే గొప్ప సంతృప్తి మరొకటి ఉండదు. గత పదేళ్లుగా రక్తదానం చేస్తూ ఎంతోమంది జీవితాల్లో వెలుగు నింపగలిగాను. ఇప్పటివరకు 80 సార్లు రక్తదానం చేయడం, 7 సార్లు ప్లేట్లెట్స్ దానం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. రక్తానికి ప్రత్యామ్నాయం లేదు. ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా రక్తదానం చేసి ప్రాణదాతగా మారాలి. వికలాంగత్వం సేవకు అడ్డంకి కాదని నా జీవితంతో నిరూపించాలనేదే నా సంకల్పం. భవిష్యత్తులో కూడా రక్తదాన సేవలను మరింత విస్తృతంగా కొనసాగిస్తాను.అని మధుసూదన్ తెలిపారు.

## సీపీఐ పార్టీలోకి భారీగా చేరికలు

నాంపల్లి, జూన్,13(ప్రజా జ్యోతి): ఆత్మగౌరవం తోటి నిలబడే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఎమ్మెల్సీ, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. శనివారం నాంపల్లి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో మండలంలోని రేవెల్లి గ్రామానికి చెందిన పలువురు గ్రామ సర్పంచ్ బట్టు శ్రీను యాదవ్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ వంగూరు సాయిలు, వార్డు సభ్యులు రేవల్లి శ్రీకాంత్, సత్తయ్య, కొండ్రెడ్డి లింగయ్య వెంకటయ్య, గంట యాదయ్య, ఎడవల్లి వెంకటయ్య, మద్ది రమేష్, వడ్లకొండ శ్రీనివాస్, చిరుమర్తి వెంకటయ్య ,వీరమల్ల చిన్న, మల్లేష్ ,తుమ్మలపల్లి జైపాల్ రెడ్డి, ప్రజలు ఎమ్మెల్సీ సమక్షంలో సీపీఐ పార్టీలో భారీగా చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు అంతా కమ్యూనిస్టు పార్టీ దేనని అన్నారు. కమ్యూనిస్టు అంటేనే న్యాయం కోసం ధైర్యంగా నిలబడి మాట్లాడే పార్టీ అని, కార్మికుల, కర్షకుల కోసం అనేక పోరాటాలు చేసి ప్రజల పక్షాన నిలబడ్డది పార్టీ అన్నారు. ప్రపంచంలో 150 దేశాలలో ఉన్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. మండలంలో ఇంటర్మీడియట్ కళాశాల ,రెవెన్యూ కార్యాలయం ,ప్రభుత్వ ఆసుపత్రి, పలు కార్యాలయాలు సీపీఐ పార్టీ ప్రభుత్వ ఆధీనంలో ఏర్పాటు చేసినవి అన్నారు.ప్రస్తుతం డిగ్రీ కళాశాల లేక ఇంటర్ పూర్తి అయిన విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక మధ్యలోనే మానేస్తున్నటువంటి పరిస్థితిని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అందుకు ఆయన స్పందించి మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని, అలాగే 50 పడకల ఆసుపత్రి త్వరలో నిర్మాణం పూర్తయ్యేలా ప్రభుత్వంతో మాట్లాడి చేపడుతామన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి, సీపీఐ మండల కార్యదర్శి సూదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శి నేతాల రాజు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జనం పాట జగన్, మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య, పల్లె సైదులు, వడ్డేపల్లి ఉపసర్పంచ్ బుషిపాక యాదయ్య, నాయకులు దామెర రమేష్, బుషిపాక ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ ఐ వినయ్ కుమార్ ని కలిసిన టిఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయకుమార్

ఆలేరు జూన్ 13 ప్రజా జ్యోతి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల సబ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ ని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడ



గ్రామానికి చెందిన టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంపల విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వెంకటేష్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ పట్టణ అధ్యక్షులు ఎజాస్ కి పరామర్శ

ఆలేరు జూన్ 13 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఇటీవల అనారోగ్యానికి గురైన సందర్భంగా శనివారం ఆలేరు



మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు వారి నివాసంలో మర్యాద పూర్వక కలిసి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మల్లెల శ్రీకాంత్, వట్టిపెల్లి శ్రీనివాస్,పార్శ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బడుగుల లింగయ్య యాదవ్ పుట్టినరోజు వేడుకలు

పాలకవీడు, జూన్ 13(ప్రజా జ్యోతి ): మాజీ రాజ్యసభ సభ్యులు, సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ పుట్టినరోజు వేడుకలను




పాలకవీడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకవీడు మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కిష్టిపాటి అంజిరెడ్డి, పసుపులేటి సైదులు,షేక్ మహబూబ్ అలీ, రూపావత్ రమేష్, బొడ్డుపల్లి భార్గవ్ చారి, మహేందర్ రెడ్డి,నరేష్, అచ్చయ్య,అందె వెంకన్న,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ శ్రీనివాస్ కు బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు, గోల్డ్ మెడల్

కోదాడ టౌన్, జూన్ 13 (ప్రజా జ్యోతి): ఇన్సూరెన్స్ వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేసిన కోదాడకు చెందిన



సీనియర్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ ఎస్.ఎస్. శ్రీనివాసరావును బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు వరించిరంది. ఏప్రిల్ నెలకు సంబంధించి ఇన్సూరెన్స్ రంగంలో మెరుగైన పనితీరు కనపరచడంతో శ్రీనివాసరావు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ నెల 19వ తేదీన వరంగల్ నగరంలోని సాంస్కృతిక వేదిక 'కాళోజీ నారాయణ రావు కళాక్షేత్రం'లో సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఒక ఉన్నత స్థాయి సమావేశం జరగనుంది. ఈ వేదికపైనే సంస్థ ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఆయన ఈ బెస్ట్ పర్ఫామెన్స్ పురస్కారాన్ని, గోల్డ్ మెడల్ ను అందుకోనున్నారు. నిరంతర శ్రమ, వినియోగదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నాణ్యమైన సేవలు అందించడం వల్లే తనకు ఈ విజయం సాధ్యమైందని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# పాలిటెక్నిక్‌లో జూన్ 16న పాలీసెట్ ధ్రువపత్రాల పరిశీలన





**నందిపేట్, ప్రజాజ్యోతి:** నందిపేట్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల హెల్ప్‌లైన్ కేంద్రంలో జూన్ 16న పాలీసెట్ (గ్రూహ్‌జజు) చివరి విడత ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రాజ్‌కుమార్ తెలిపారు. ఇంజనీరింగ్ డిప్లొమా ప్రవేశాల కోసం అర్హత సాధించిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థులు జూన్ 15లోపు tgpolycet.nic.in వెబ్‌సైట్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులు జూన్ 16న తమకు కేటాయించిన సమయానికి ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో వెరిఫికేషన్ కేంద్రానికి హాజరు కావాలన్నారు. ధ్రువపత్రాల పరిశీలన పూర్తైన అనంతరం జూన్ 17లోపు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని సూచించారు. నందిపేట్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ), కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి విభాగంలో 60 సీట్లు చొప్పున ప్రవేశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలతో పాటు ఉన్నత విద్య, స్వయం ఉపాధి అవకాశాలు కూడా విస్తృతంగా ఉన్నాయని ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులు సకాలంలో కౌన్సెలింగ్ ప్రక్రియలో పాల్గొనాలని ఆయన కోరారు.

# ట్రిపుల్ ఐటికి ఎంపికైన సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని

## - అభినందించిన ప్రిన్సిపాల్ నర్సయ్య




**సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 13**
సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థిని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ట్రిపుల్ ఐటి బాసరకు,సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని కె. శ్రీనిధి ఎంపికైనదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. పదవ తరగతిలో 576 మార్కులు సాధించి సత్యశోధక్ పాఠశాల టాపర్ గా నిలిచిన కె. శ్రీనిధి నిన్న విడుదల చేసిన రెండవ విడుత (చిల్డ్రన్ అఫ్ ఆర్మీడ్ పర్సనల్ ) జాబితాలో ట్రిపుల్ ఐటి కి ఎంపిక కావడం వలన పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచిందని పాఠశాల ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో విద్యార్థిని శ్రీనిధిని ప్రిన్సిపాల్ నర్సయ్య ప్రత్యేక జ్ఞాపికను అందించి అభినందించారు. ఈ సందర్బంగా నర్సయ్య మాట్లాడుతూ ఉన్నత విద్యలో ఉత్తమ లక్ష్యాన్ని నిర్దేశంచుకొని క్రమశిక్షణ, పట్టుదలతో సాధించుటకు కృషి చేయాలన్నారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు గీత సంజీవ్ పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ స్కూల్ ముద్దు

# ప్రైవేట్ స్కూల్ వద్దు గ్రామ సర్పంచ్ రోహిత్ గౌడ్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జూన్. 13**
ఇందల్వాయి మండల కేంద్రంలో డోన్కల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ రోహిత్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రవేట్ స్కూల్ వద్దు గవర్నమెంట్ స్కూల్ ముద్దు అనే నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని తండాలు కాలనీలలో తిరుగుతూ గ్రామ ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సంక్షేమ సదుపాయాలు అందుతున్నాయని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఆయన కోరారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివించడం వల్ల పేద మధ్య తరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ రోహిత్ గౌడ్ మాట్లాడుతూ మన ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాఠశాలలోనే పిల్లలను చదివించడం ఎంతో గొప్ప విషయం ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యత మైన ఉపాధ్యాయులు మెరుగైన వసతులు విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి అందువల్ల ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలను ఆదరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువకులు తల్లిదండ్రులు వీడీసీ సభ్యులు ప్రతి ఒక్కరు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల

# నివారణపై పోలీసుల అవగాహన కార్యక్రమం



**రుద్రూర్, జూన్ 13(ప్రజాజ్యోతి):** అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం రుద్రూర్ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో "అరైవ్ ఎ లైవ్" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్ఐ రేణుకాదేవి పాల్గొని ఫైర్ సేఫ్టీకి సంబంధించిన పలు జాగ్రత్తలు, సూచనలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,గృహాల్లో వంట గ్యాస్ వినియోగ సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు.గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు చెలరేగిన పరిస్థితుల్లో భయాందోళనలకు గురికాకుండా వెంటనే రెగ్యులేటర్‌ను ఆఫ్ చేయాలని, సాధ్యమైనంత వరకు తడి గుడ్డతో సిలిండర్‌ను కప్పి మంటలను అదుపులోకి తీసుకురావాలని తెలిపారు.మంటలు అధికంగా ఉన్నట్లయితే వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని సూచించారు.అగ్ని ప్రమాదం సంభవించిన ప్రాంతానికి ప్రజలు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,విద్యుత్ పరికరాలను సురక్షితంగా వినియోగించడం ద్వారా కూడా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.ప్రమాద సమయంలో అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల ప్రాణనష్టం,ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంపొందించడం,అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలను తెలియజేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అమీర్, హోంగార్డు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా భూలక్ష్మీ మాత వార్షికోత్సవం

**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 13**
బీబీపేట మండల కేంద్రంలో శ్రీ భూలక్ష్మీ మాత 12వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఇట్టి వార్షికోత్సవంలో భాగంగా శనివారం రోజున ఉదయం 8.00 గం. లకు అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. అనంతరం కటకం శ్యామ్ సుందర్ శర్మ చేతుల మీదుగా భూ లక్ష్మి మాతా నారాయణ స్వామి వార్లకు అంగరంగ వైభోవంగా కళ్యాణ మహోత్సవం జరిపించడం జరిగింది. అనంతరం అమ్మ వారికి మహిళలు ఓడి బియ్యం పోయడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం 1.00 గం. లకు అన్నదానం కార్యక్రమం జరిపించడం జరిగింది. మధ్యాహ్నం 3.00 గం. లకు నుండి ఐలయ్య కళా బృందం వారిచే ఒగ్గు కథా కాలక్షేపం చెప్పించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి, ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, వివిధ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, భూలక్ష్మీ దేవాలయ కమిటీ సభ్యులు, మున్నూరుకాపు బంధావులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఐకెపీ నిర్లక్ష్యం రైతుల ఆత్మహత్యలకు దారి

## - చెప్పింది ఒకటి చేసింది ఒకటి ఐకెపి ఎపిఎం సీసీ సీఎల నిర్లక్ష్యం రైతుల ఆత్మహత్యలకు దారి

## - ఇందాల్వాయి మండలం డోన్కల్ గ్రామ రైతుల గోస మీడియా సమావేశంలో వెల్లడి



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జూన్. 13**
దొనకల్ గ్రామంలో ఐకెపి వరి కొనుగోలు కేంద్రం నుండి గ్రామ రైతులు మోహన్ రెడ్డి,,శ్రీకాంత్ కొనుగోలు కేంద్రంలో తూకంలో భారీ మోసాలు జరిగాయని ఈనెల 11వ తేదీన రైతులు నిజాంబాద్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి జరిగిన మోసాన్ని రైస్ మిల్లర్ల నిర్వాహకాలపై రైతులు కలెక్టర్కు విన్నవించారునిజామాబాద్ డిఆర్డిఏ పిడిని కలిసి తూకం లో జరిగిన మోసాలు నిబంధనలకు విరుద్ధంగా రైస్ మిల్లర్లు బస్తాలపై అదనపు తూకం చేస్తున్నారని డోనకల్ గ్రామానికి చెందిన రైతులు లిఖితపూర్వకంగా అధికారులకు ఫిర్యాదు చేశారు నిబంధనల ప్రకారం కాకుండా ప్రతి బస్తాప్ గన్ని బ్యాగ్ సంచి బరువుతో కలిపి 41 కిలోలు ఎనిమిది గ్రాములు తూకం వేయాలి ఇందులో సంచి బరువు కిలో 8 గ్రాములు నిర్ణయించి 40 కిలోల ధాన్యం లెక్కించాల్సి ఉంటుంది కానీ సదర్ ఐకెపి కేంద్రం మరియు రైస్ మిల్లు నిర్వాహకులు కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా ప్రతి బస్తా పై అదనంగా నాలుగు కిలోల చొప్పున తరువు తీస్తున్నారని దీనివల్ల మొత్తంగా 1352 కిలోల ధాన్యాన్ని నష్టపోయానని మీడియాతో మోహన్ రెడ్డి అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పట్ల ఎంతో పారదర్శకంగా ఉంటూ ప్రభుత్వ నిబంధన ప్రకారం కొనుగోలు చేయాల్సిందిగా ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని తుంగతుర్తి ఐక్యప అధికారులు రైస్ మిల్లర్లు కలిసి కుమ్మక్కై ఆరు కాలం కష్టపడి పండించిన రైతులను నట్టేట ముసిస్తున్నారని వారు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా దొనకల్ గ్రామ రైతులను జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వం వెంటనే స్పందించి జరిగిన నష్టాన్ని రేస్మిల్లాల నుండి ఇప్పించాల్సిందిగా రైతులందరూ ముక్తకంఠంతో ప్రభుత్వ అధికారులను కోరుచున్నారు లేనియెడల రైతులందరూ కలిసి ముక్కుమ్మడిగా జాతీయ రహదారి ముట్టడిస్తామని న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు మీడియా ముందు వాపోయారు ఇట్టి విషయమై ఐకెపి ఎపిఎం ను మీడియా వివరణ కోరగా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని సమాధానం దాటవేశారు ఈ కార్యక్రమంలో డోన్కల్ గ్రామ రైతులు మోహన్ రెడ్డి శ్రీకాంత్ భాస్కర్ ఎల్లయ్య స్వామి పాల్గొన్నారు.

# స్క్రీన్ ప్లేని తలపించిన 'ఆపరేషన్ కవచ్'

- 'పోకిరి' స్టైల్లో దొంగను పట్టుకున్న కామారెడ్డి పోలీసులు!
- ఆపరేషన్ కవచ్' పంజా.. గంటల్లోనే చోరీ కేసు ఛేదన - నిందితుడి అరెస్ట్, సొత్తు స్వాధీనం
- దయల్-100 అలర్ట్.. కంట్రోల్ రూమ్ కమాండ్.. పక్కా స్కెచ్‌తో దొంగను పట్టుకున్న కామారెడ్డి పోలీసులు
- నేరస్థులకు నిద్రలేకుండా చేస్తున్న 'ఆపరేషన్ కవచ్'.. గంటల వ్యవధిలోనే దొంగను కటకటాల వెనక్కి నెట్టిన పోలీసులు
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి జూన్ 13. (ప్రజాజ్యోతి)**
మనం ఒకసారి కమిట్ అయితే మన మాట మనమే వినం" అన్న రేంజ్ లో సినిమా స్క్రీన్ ప్లేని తలపించేలా కామారెడ్డి జిల్లా పోలీసులు మెరుపు వేగంతో స్పందించి, రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో నిరూపించారు. అర్ధరాత్రి దొంగతనం జరిగితే.. తెల్లవారేసరికి నిందితుని దొంగతనం జరిగిన కొన్ని గంటల్లోనే అదీ సినిమాటిక్ స్టైల్లో చేజ్ చేసి నిందితుడిని కటకటాల వెనక్కి నెట్టారు. కామారెడ్డి పోలీసులు అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఆపరేషన్ కవచ్' మరియు 'పోలీస్ కంట్రోల్ రూమ్' సమన్వయం ఎంత పక్కాగా పనిచేస్తుందో ఈ ఘటన మరోసారి ప్రూవ్ చేసింది. లింగాపూర్ గ్రామంలో జరిగిన ఇంటి చోరీ కేసును కేవలం గంటల వ్యవధిలోనే 'షార్ప్ అండ్ స్వీట్' గా ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేయడమే కాకుండా చోరీ సొత్తును రికవరీ చేసి, నేరస్థులకు వెన్నులో వణుకు పుట్టిస్తూ, ప్రజలకు కొండంత భరోసా కల్పిస్తూ "నేరస్థులకు భయం.. ప్రజలకు భరోసా" అనే నినాదాన్ని నిజం చేశారు.తేదీ 11.06.2026 రాత్రి... దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో ఓ వ్యక్తి తన ఇంటికి తాళం వేసి, హాయిగా ఇంటి ముందు నిద్రపోయాడు. కట్ చేస్తే... తెల్లవారుజామున (12.06.2026) ఇంట్లో ఏదో వింత శబ్దం. కళ్ళు తెరిచి లోపలికి వెళ్లి చూసేసరికి అక్కడొక అపరిచిత వ్యక్తి సామాన్లు వెతుకుతున్నాడు. యజమానిని చూడగానే ఆ దొంగ 'అక్కడి నుంచి తోకముడిచాడు. లోపల చూస్తే ఒక మొబైల్ ఫోన్, రూ.2,500 క్యాష్ మాయమయ్యాయి.

**మైండ్ బ్లోయింగ్ 'కంట్రోల్ రూమ్' స్కెచ్.. కమాండ్ సెంటర్ అలర్ట్!**
ఇక్కడే అసలు సినిమా మొదలైంది. బాధితుడు కంగారు పడకుండా వెంటనే డయల్-100కు కాల్ చేసి, దొంగ పారిపోయేటప్పుడు వేసుకున్న బట్టల వివరాలను (డ్రెస్ కోడ్) పూసగుచ్చినట్లు చెప్పాడు.ఇక అంతే... కామారెడ్డి జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ ఒక్కసారిగా యాక్షన్ మోడ్‌లోకి వచ్చింది. నిమిషాల వ్యవధిలో వైర్‌లెస్ సెట్లు గర్జించాయి. కంట్రోల్ రూమ్ సిబ్బంది పక్కా ప్లానింగ్‌తో అలర్ట్ మెసేజ్‌ను జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు, నైట్ పెట్రోలింగ్ బృందాలకు, బ్లూ కోల్ట్స్ సిబ్బందికి చేరవేశారు. ముఖ్యంగా గ్రౌండ్ లెవల్‌లో ఉన్న 'ఆపరేషన్ కవచ్' టీమ్స్ మొత్తాన్ని ఒక కంటిన్యూయస్ నిఘా వలయంగా మార్చేశారు. కంట్రోల్ రూమ్ స్ట్రాటజీ: దొంగ ఏ దారిలో వెళ్లినా తప్పించుకోలేనంత పక్కాగా రూట్ మ్యాప్ జియో-ఫెన్సింగ్ లాగా అలర్ట్ చేశారు.

**'ఆపరేషన్ కవచ్' చెక్‌పోస్ట్ దగ్గర హై-వోల్టేజ్ నిఘా !**
లింగాపూర్ నుంచి కామారెడ్డికి వెళ్లే దారిలో 'వసుంధర వెంచర్' సమీపంలో ఆపరేషన్ కవచ్ చెక్‌పోస్ట్‌ను పోలీసులు అప్పటికే లాక్ చేసేశారు. ప్రతి వాహనం తనిఖీ అయితే తప్ప వెళ్లకుండా చేశారు. సరిగ్గా అదే సమయంలో తాడ్వాయి వైపు నుంచి కామారెడ్డికి వస్తున్న ఒక ఆటో అక్కడ ఆగింది. పోలీసుల షార్ప్ ఐస్ ఆటోలో కూర్చున్న ఓ వ్యక్తిపై పడ్డాయి. కంట్రోల్ రూమ్ ఇచ్చిన డ్రెస్ డిస్క్రిప్షన్.. ఆ వ్యక్తి వేసుకున్న బట్టలు వందకు వంద శాతం మ్యాచ్ అయ్యాయి!. ఏమాత్రం చాన్స్ ఇవ్వకుండా అతడిని లౌక్యంగా అదుపులోకి తీసుకున్నారు.

**ఫ్లాష్ బ్యాక్ చూస్తే వణుకు....ఇప్పుడు కటకటాల వెనక్కు!**
పోలీస్ స్టైల్లో విచారించేసరికి సదరు నిందితుడు తలవంచక తప్పలేదు. తానే లింగాపూర్‌లో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి చోరీకి గురైన మొబైల్ ఫోన్, రూ.2,500 నగదును రికవరీ చేశారు. నిందితుడి వివరాలు : రాథోడ్ బొజ్జు (45), తండ్రి: లింబయ్య. నివాసం :కన్నాపూర్ తాండా, రామారెడ్డి మండలం (వృత్తి: కూలీ). హిస్టరీ : ఇతను మామూలోడు కాదు.. పాత నేరస్థుడు! గతంలో దేవునిపల్లి, నిజామాబాద్ ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇతనిపై పలు దొంగతనం కేసులు ఉన్నాయి. జైలు శిక్ష కూడా అనుభవించి వచ్చాడు.దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం ఆదేశాల మేరకు జైలు గదికి (రిమాండ్) తరలించారు.

**అప్రమత్తతకు గుర్తింపు: సిబ్బందికి ఎస్పీ రివార్డులు అందజేత:**
ఈ ఆపరేషన్‌లో అసాధారణమైన ప్రతిభ, సమర్థత కనబరిచిన పోలీస్ సిబ్బందిని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ప్రత్యేకంగా అభినందించారు. గ్రౌండ్ లెవల్‌లో చాకచక్యంగా వ్యవహరించి దొంగను పట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ ఏఆర్ శంకర్, కానిస్టేబుళ్లు మోసిన్, రంజిత్, గంగారంలతో పాటు... కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా మెరుపు వేగంతో స్పందించి సకాలంలో వైర్‌లెస్ అలర్ట్ అందించిన కానిస్టేబుళ్లు సంతోష్ రెడ్డి, రమేష్, దేవరాజ్లను ఎస్పీ కార్యాలయానికి పిలిపించి, నగదు బహుమతులు (క్యాష్ రివార్డ్స్) అందజేశారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 13. (ప్రజాజ్యోతి)**
పోలీస్ అంటేనే ధైర్యం. ఏ ఆపదొచ్చిన మొదటగా గుర్తుచేది పోలీసులే. ఆ పోలీసులకు మానవత్వం తోడైతే.. ఏ పేదవాడికి కన్నీరు ఉండవు అని చెప్పేందుకు జుక్కల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే శ్రీనివాస్ నాయక్ నిదర్శనం. మాచారెడ్డి మండలంఎల్లంపేట పక్క గ్రామం పందిమడుగు తాండకు చెందిన భూక్యా శ్రీను మరణించారు. నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియలు నిర్వహించిన పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న ఎల్లంపేట గ్రామానికి చెందిన కానిస్టేబుల్ శ్రీను నాయక్ అంత్యక్రియలకు రూ. 5వేల ఆర్థిక సాయం అందించి.. ఆ కుటుంబానికి కొండంత మనోధైర్యాన్ని ఇచ్చారు. మృతి చెందిన శ్రీను భార్య జున్ను, ఇద్దరు కుమారులైన మహేందర్, వీరేందర్ లకు నేనున్నా అంటూ భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం చేసిన కానిస్టేబుల్ శ్రీను నాయక్ ను నాయకులు అభినందించారు.

# హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్‌గా దేవోల్లా రాములు

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 13. (ప్రజాజ్యోతి)**
హ్యూమన్ రైట్స్ యాంటీ కార్పొరేషన్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా చైర్మన్‌గా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామానికి చెందిన దేవోల్లా రాములు ఎన్నికయ్యారు. ఇట్టి కార్యవర్గ సమావేశం సికింద్రాబాద్ అమృతవాణి నిలయంలో ఏర్పాటు చేశారు.ఈ మేరకు దేవోల్లా రాములు కు నియమాకపత్రాన్ని హ్యూమన్ రైట్స్ నేషనల్ ఫౌండర్ డైరెక్టర్ సాల్మన్ రాజ్, డైరెక్టర్ రవికుమార్ లీగల్ వింగ్ చైర్మన్ ఊర్మిళ రాణి పాత్రో మరియు స్టేట్ చైర్మన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండ ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ మంజుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగాదేవోల్లా రాములు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానన్నారు.మానవ హక్కులు (హ్యూమన్ రైట్స్) అంటే మనిషిగా జన్మించిన ప్రతి ఒక్కరికీ, ఎలాంటి వివక్ష లేకుండా (కుల, మత, వర్గ, లింగ భేదాలు లేకుండా) సంక్రమించే ప్రాథమిక హక్కులు మరియు స్వేచ్ఛ. ఇవి ప్రతి మనిషి గౌరవంగా జీవించడానికి అవసరమైన న్యాయం మరియు సమానత్వాన్ని అందిస్తాయని తెలిపారు.



## బైరాపూర్‌లో విషాదం..

# కడుపునొప్పితో బాధపడుతున్న ఉద్యోగి మృతి



**బీర్కూర్, ప్రజా జ్యోతి, జూన్ 13:**
బీర్కూర్ మండలం బైరాపూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పందుల సాయిలు (48) తీవ్ర కడుపునొప్పి బాధలను భరించలేక శుక్రవారం అర్ధరాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం ప్రకారం సాయిలు గత ఆరు నెలలుగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. పలుమార్లు వైద్యం చేయించుకున్నప్పటికీ ఆరోగ్య పరిస్థితిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. గత మూడు రోజులుగా నొప్పి మరింత ఎక్కువ కావడంతో శుక్రవారం రాత్రి ఇంట్లోని వంటగదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి పంపించారు. మృతుడు ఇరిగేషన్ శాఖలో నిజాంసాగర్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ నంబర్--20 కాలువపై లష్కర్‌గా గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా, సాయిలు భార్య మూడేళ్ల క్రితమే మృతి చెందగా, అతనికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బీర్కూర్‌లో దొంగల బీభత్సం

## రూ.1.20 లక్షల నగదు,
## 3 తులాల బంగారం, 13 తులాల వెండి ఆభరణాల చోరీ

**బీర్కూర్, జూన్ 13 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండల కేంద్రంలో దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసి ఉన్న ఓ ఇంటిని లక్ష్యంగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఇంటి యజమాని ఇంటికి తిరిగి వచ్చి చూడగా చోరీ జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.బాధితుడి ఫిర్యాదు మేరకు దొంగలు ఇంట్లోకి ప్రవేశించి సుమారు మూడు తులాల బంగారం, 13 తులాల వెండి ఆభరణాలతో పాటు నగదు రూ.1.20 లక్షలు ఉంటుందని బాధితుడు పేర్కొన్నాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మండల కేంద్రంలో జరిగిన ఈ ఘటన స్థానికుల్లో ఆందోళన కలిగించింది.

## బీఆర్ఎస్ శ్రేణుల సందడిలో
# వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు




**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూన్ 13:** గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదినాన్ని తూప్రాన్ పట్టణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ రాణి సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు చెలిమెల రఘుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా పట్టణంలో ర్యాలీ నిర్వహించిన పార్టీ శ్రేణులు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతాప్ రెడ్డి ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం లక్ష్మీ గణపతి ఆలయ ప్రాంగణంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టి సేవా కార్యక్రమాలతో జన్మదినాన్ని ప్రత్యేకంగా జరుపుకున్నారు. ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల అండదండలు తనకు ఎల్లప్పుడూ బలాన్నిస్తాయని, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తానని వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు సతీష్ చారి, మండల అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సమతా కాశిరెడ్డి, కౌన్సిలర్లు చెలిమెల రాములు, జైపాల్ రాథోడ్, బొడ్డు రాధా శ్రీనివాస్, ఐలేష్ యాదవ్, మాజీ ఎంపీపీ హరికృష్ణ,సర్పంచులు ఆంజనేయులు గౌడ్, హరీష్ గౌడ్, శ్రీనివాస్, భాస్కర్, నాయకులు కిష్టారెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, చక్రవర్తి, గౌరె వెంకట్ రెడ్డి, ఉమా శంకర్, పోతరాజు ధనరాజ్, అనిల్, ముజీబ్, చంద్రారెడ్డి, మన్నె శ్రీనివాస్, విజయ్, సామల అశోక్, ఉపేందర్, రమేష్, పన్నీర్ రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శని దోష నివారణకు విశేష పూజలు
# భక్తులతో కిటకిటలాడిన ఆలయం
### – శని త్రయోదశి వేళ తూప్రాన్ శనిశ్వరాలయంలో భక్తుల రద్దీ



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూన్ 13:** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని పెద్దచెరువు కట్టపై ఉన్న శ్రీ విరాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోని శనిశ్వరాలయంలో శని త్రయోదశి సందర్భంగా శనివారం భక్తుల సందడి నెలకొంది. ఉదయం నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో పాల్గొని శనిదేవుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, ప్రధాన అర్చకులు సలక ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక శని పూజలు, తిలాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, శనివారంతో త్రయోదశి తిథి కలిసిన రోజును శని త్రయోదశి లేదా శనైశ్చర త్రయోదశిగా పరిగణిస్తారని వివరించారు. శనివారం శనిదేవునికి, త్రయోదశి తిథి పరమశివునికి అత్యంత ప్రీతికరమైనదని, ఈ రెండు ఒకే రోజున రావడం విశేష శుభప్రదమని తెలిపారు. జాతకంలో శని ప్రభావాలు, ఎలినాటి శని, అర్ధాష్టమ శని వంటి దోషాలతో బాధపడేవారు ఈ రోజు భక్తిశ్రద్ధలతో శనిదేవుని ఆరాధిస్తే శుభఫలితాలు కలుగుతాయని పేర్కొన్నారు. నువ్వుల నూనెతో తిలాభిషేకం చేయడం, నల్ల నువ్వులు, నల్ల వస్త్రాలు, ఇనుము, నువ్వుల నూనె వంటి వస్తువులను అవసరమైన వారికి దానం చేయడం శ్రేయస్కరమని సూచించారు. త్రయోదశి శివారాధనకు కూడా విశేషమైన రోజు కావడంతో శివాలయ దర్శనం చేసుకోవడం మంచిదన్నారు. ఉదయం వివిధ సమయాల్లో గ్రూపుల వారీగా అభిషేకాలు నిర్వహించగా, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాణి సత్యనారాయణ గౌడ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గౌరె వెంకట్ రెడ్డి, మాజీ ఇస్లాంపూర్ సర్పంచ్ నరేందర్ రెడ్డి, వెంకటరత్నాపూర్ మాజీ సర్పంచ్ వెంకటరాం రెడ్డి, కౌన్సిలర్లు నాగేష్, భ్రమయ్య, రవి, విజయ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా వంటేరు ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు
### – బీజేపీని కాంగ్రెస్ను త్వరలో బొంద పెడతాం ఒంటేరు ప్రతాపరెడ్డి వాక్యాలు
### – కాంగ్రెస్ దొంగ హామీలతోనే ప్రజలను మోసం చేస్తుందన్నారు
### – గెలిచేది టీఆర్ఎస్ ప్రభుత్వమే అని వంటేరు ప్రతాప్ రెడ్డి వాక్యానించారు




**మనోహరాబాద్, జూన్ 13 (ప్రజా జ్యోతి)** ఘనంగా గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం కల్లాకల్ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వంటేరు ప్రతాపరెడ్డికి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఇమామ్ పూర్ శేఖర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే కాంగ్రెస్ బిజెపిని ప్రజల బొంద పెడతారని వాక్యానించారు. వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎవరు ఎవరికి భయపడొద్దు వచ్చే ప్రభుత్వం మనదే అని కార్యకర్తలకు మండల నాయకులకు సూచనలు చేశారు. నా జన్మదిన వేడుకలకు వచ్చిన మనోహరాబాద్ మండల్ బి ఆర్ ఎస్ కుటుంబం మనదే అని కేసిఆర్ కుటుంబంలో కలిసికట్టుగా పని చేద్దామని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో లింగరెడ్డిపేట్ శ్రీనివాస్ గౌడ్, పంజా బిక్షపతి, ముప్పిరెడ్డిపల్లి నరాల రమేష్, లక్ష్మణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# దత్తగిరిలో వైభవంగా శని త్రయోదశి పూజలు
### – ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జహీరాబాద్ ఆర్డీవో – కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించిన ఆర్డీవో

**జహీరాబాద్, జూన్ 13(ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో ఉన్న శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో వెలసిన శ్రీ శనీశ్వర స్వామి దేవాలయంలో శనివారం శని త్రయోదశి సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఆర్డీవో దేవుజా కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసి శ్రీ శనీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆశ్రమ ప్రాంగణంలోని జ్యోతిర్లింగాలు, పంచవృక్షాలు, శ్రీ దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఆర్డీవోకు ఆశ్రమ పీఠాధిపతి శ్రీ అవధూతగిరి మహారాజ్ పూలమాలలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. శని త్రయోదశి సందర్భంగా ఆశ్రమంలో భక్తుల రద్దీ నెలకొంది.



# బూచి నెల్లి పాఠశాలలో కొనసాగుతున్న బడిబాట




**జహీరాబాద్, జూన్ 13(ప్రజా జ్యోతి న్యూస్)** మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూచి నెల్లిలో మండల విద్యాధికారి మాణయ్య గ్రామ సర్పంచ్ సునీత శ్రీనివాస్ గ్రామ సెక్రెటరీ అంబికా మరియు ఉపాధ్యాయులతో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమము కొనసాగింది. బడిబాట కార్యక్రమములో భాగంగా గ్రామంలోని రైతు కూలీలు ఉపాధి హామీ పథకం మహిళలు డ్వాక్రా మహిళలతో క్షేత్రస్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి మండల విద్యాధికారి మాణయ్య మాట్లాడుతూ పాఠశాల నిర్వాహణలో ఉపాధ్యాయుల పాత్ర ఎంత కీలకమో అంతే బాధ్యత మహిళా సంఘాలది కూడా అని అన్నారు అందుకే రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో మహిళా సంఘాల అభ్యర్థులకే పాఠశాల చైర్పర్సన్ పదవి ఇచ్చారు అని గుర్తు చేశారు. మహిళా చైర్ పర్సన్ ల ఆధ్వర్యంలోనే మన పాఠశా లలు కొనసాగుతున్నాయి అన్నారు. మీ పిల్లలను మన ఊరు మన బడిలో చేర్పించి మన ఊరి బడి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. సర్కారు బడిలోనే నైపుణ్యం గల ఉపాధ్యాయులు నైతిక విలువలతో కూడిన విద్యను మన విద్యార్థులకు బోధిస్తున్నారని అన్నారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థు లకు తరగతుల వారిగా గ్రూపులుగా విద్యార్థు లను విభజించి ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి ఆ గ్రూప్ బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. విద్యార్థుల పట్ల చదువులో ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్లనే 2026 సంవత్సరానికి 10వ తరగతిలో డి.సహస్ర 540 సి.సమంతా 529 హెప్సిబా 525 ఏ.వీణ కుమారి 515 ఎం .అమూల్య 511 మార్కులు సాధించి మండల స్థాయిలో టాపర్లుగా మన విద్యార్థులు నిలిచారన్నారు. తదుపరి గ్రామ సర్పంచ్ సునీత శ్రీనివాస్ మాట్లాడుతూ... గతంలో ప్రభుత్వ పాఠశాలల పట్ల విద్యార్థుల – తల్లి దండ్రులలో భిన్నాభిప్రాయాలు ఉండేవి అని, అవి కేవలం వారిలో ఉన్న అపోహ మాత్రమే అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎక్కువ శాతం విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలో, ఉద్యోగాలలో ఉన్నారన్నారని, నేను కూడా మన ఊరు పాఠశాలలో చదువుకొని గ్రామ సర్పంచుగా కొనసాగుతున్నాను అని చిరునవ్వుతో అన్నారు. మన పిల్లలను మన ఊరి బడిలో చేర్పించి పిల్లల భవిష్యత్తుకై బంగారు బాట వేస్తాము అని, వారితో సర్కారు బడి ముద్దు-ప్రైవేటు బడి వద్దు అనే నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాణయ్య గ్రామ సర్పంచ్ సున్నిత శ్రీనివాస్ గ్రామ సెక్రటరీ, అంబికా ఫీల్డ్ అసిస్టెంట్, హేమలత మరియు పాఠశాల ఉపాధ్యాయులు లాలయ్య ఎం గోపాల్ మై బల్లి ఏ సురేష్ బాబు ఎన్ నర్సింలు సంజీవ్ కుమార్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా సీఎం రిలీఫ్ ఫండ్
# లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన చైర్మన్ కృష్ణారెడ్డి



**అందోలు, జూన్ 13 (ప్రజాజ్యోతి):** ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) పథకం ఎంతో ఉపయోగపడుతోందని అందోల్-జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి అన్నారు. జోగిపేటలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోందన్నారు. అనారోగ్య చికిత్సలు, అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలపై అవగాహన పెంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం అనేక కుటుంబాలకు ఊరటనిస్తోందని అన్నారు. కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ రాజశేఖర్, 18వ వార్డు కౌన్సిలర్ శశిరేఖ అనిల్కుమార్, 14వ వార్డు కౌన్సిలర్ ఊర్మిళా దుర్గేష్తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సంఘటితంగా ఉద్యమిద్దాం
### – బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ డిపిఆర్
### – జహీరాబాద్ నుండి వికారాబాద్ మార్చడంపై అఖిల పక్ష నేతల ఆగ్రహం




**జహీరాబాద్, జూన్ 13(ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ నుండి వికారాబాద్ మార్చడం పై అఖిల పక్ష నేతల ఆగ్రహం ఇట్టి విషయం పై పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బిఆర్ఎస్, కాంగ్రెస్,బీజేపీ, ఏం.ఐ.ఏం, సీపీఐ సిపిఎం, ఎంజేపీ, టి.ఆర్.పి అఖిలపక్ష నాయకులు, ఉద్యోగ సంఘాలు, మేధావులు, వ్యాపార సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావు, వివిధ పార్టీ నాయ కులు, ముఖ్యులు మాట్లాడుతూ... బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ డిపిఆర్, జహీరాబాద్ నుండి వికారాబాద్ మార్చడం తీవ్రంగా ఖండిస్తున్నాం అని, తిరిగి జహీరాబాద్ కు బుల్లెట్ ట్రైన్ ను వెంటనే మంజూరు చేసే వరకు ఉద్యమిస్తాం అని భవిష్యత్తు కార్యాచరణ త్వరలో ప్రకటిస్తాం అని తెలిపారు. అనంతరం సెంట్రల్ రైల్వే శాఖ మంత్రివర్యులు అశ్వినీ వైష్ణవ్ కి సంతకాలు సేకరించిన లేఖను జహీరాబాద్ రైల్వే స్టేషన్ మేనేజర్కి అందజేశారు.

# డీసీసీబీ పగ్గాలు మళ్లీ చిట్టికే?
### – సోమవారం బాధ్యతల స్వీకరణ

**కొండపాక, జూన్ 13: (ప్రజా జ్యోతి ):-** ఉమ్మడి మెదక్ జిల్లా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డిసిసిబి) అధ్యక్ష పదవిని మరోసారి చిట్టి దేవేందర్ రెడ్డికి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో డిసిసిబి పగ్గాలు మరోసారి చిట్టి చేతికే వెళ్లాయి. 2019లో జరిగిన డిసిసిబి ఎన్నికల్లో కొండపాక మండలం నుంచి అత్యధిక మద్దతు సాధించిన చిట్టి దేవేందర్ రెడ్డి ఏకగ్రీవంగా డిసిసిబి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తన పదవీకాలంలో సహకార రంగ బలోపేతానికి కృషి చేసిన ఆయన, రైతులకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువయ్యేలా పలు చర్యలు చేపట్టారు. అయితే, అధ్యక్షుడి పదవీకాలం ముగిసిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఎన్నికలు నిర్వహించకుండా కొంతకాలం పాటు ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో డిసిసిబి వ్యవహారాలను కొనసాగించింది. అనంతరం సుమారు 20 రోజుల క్రితం మండల స్థాయి సహకార సంఘాలకు గతంలో పనిచేసిన డైరెక్టర్లు, అధ్యక్షులనే తిరిగి నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి అధ్యక్ష బాధ్యతలను మరోసారి చిట్టి దేవేందర్ రెడ్డికి అప్పగిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో ఆయన సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ ప్రకటనతో ఆయన అనుచరులు అనుచరులు, సహకార సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిట్టి దేవేందర్ రెడ్డి నాయకత్వంలో డిసిసిబి మరింత అభివృద్ధి చెందుతుందని, రైతులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో ఉమ్మడి జిల్లా సహకార రంగంలో రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది.

# టోల్గేట్ వద్ద బారులు తీరిన వాహనాలు: ట్రాఫిక్ జామ్

**కొండపాక, జూన్ 13: (ప్రజా జ్యోతి ):** రెండు రోజుల వరుస సెలవులు కావడంతో హైదరాబాద్ నుంచి స్వగ్రామాలకు, బయలుదేరిన వాహనదారులతో రాజీవ్ రహదారిపై భారీ రద్దీ నెలకొంది. కొండపాక మండల పరిధిలోని దుద్దెడ సమీపంలోని టోల్గేట్ వద్ద శనివారం వాహనాలు బారులు తీరాయి. టోల్ ప్లాజా వద్ద వాహనాల రాకపోకలు ఒక్కసారిగా పెరగడంతో కొంతసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. టోల్గేట్ దాటేందుకు కార్లు, ద్విచక్ర వాహనాలు, ప్రైవేట్ బస్సులు, ఇతర వాహనాలు పొడవైన క్యూలలో నిలిచి పోయాయి. దీంతో ప్రయా ణికులు ఇబ్బం దులు ఎదుర్కొన్నారు.



# ఎడ్ల గురువారెడ్డి సేవలు మరిచిపోలేనివి
### – జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలి
### – కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నందిని సిద్ధారెడ్డి




**సిద్దిపేటఅర్బన్, జూన్13(ప్రజాజ్యోతి):-** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో కామ్రేడ్ ఎడ్ల గురువారెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఎడ్ల గురువారెడ్డి సేవలు మరిచిపోలేనివి అని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నందిని సిద్ధారెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, సిద్దిపేట తొలి ఎమ్మెల్యే ప్రజానాయకుడు కామ్రేడ్ ఎడ్ల గురువారెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని విక్టరీ చౌరస్తా వద్ద ఉన్న ఆయన విగ్రహానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కవి, రచయిత నందిని సిద్ధారెడ్డి ఎడ్ల గురువారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నందిని సిద్ధారెడ్డి మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన రైతాంగ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పాల్గొని ప్రజల హక్కుల కోసం అంకితభావంతో పనిచేశారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజకీయ జీవితాన్ని కొనసాగించిన గురువారెడ్డి సిద్దిపేటకు తొలి ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని గుర్తు చేశారు. ఎడ్ల గురువారెడ్డి అధికారాన్ని ప్రజాసేవకు సాధనంగా భావించి, రైతులు, కూలీలు, పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. నేటి తరానికి ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని, తెలంగాణ చరిత్రలో చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తి, ప్రజా సేవలను యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గురువారెడ్డి జీవిత చరిత్రను రాష్ట్ర పాఠ్యపుస్తకాలలో చేర్చి విద్యార్థులకు పరిచయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు డా పాపయ్య, సీనియర్ పాత్రికేయులు అంజయ్య , టీయూడబ్ల్యూజే (ఐజెయు) జిల్లా అధ్యక్షులు రంగాచారి, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, ఎడ్ల వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం
### సర్పంచ్ పంజ స్వామి



**దౌల్తాబాద్, జూన్ 13: ( ప్రజా జ్యోతి)** నిరుపేద కుటుంబాలకు సహాయ నిధి వరమని సర్పంచ్ పంజా స్వామి అన్నారు. శనివారం మండల పరిధిలోని గాజులపల్లి గ్రామానికి చెందిన బొల్లి లచ్చయ్య తండ్రి మల్లయ్య కు ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 60 వేల రూపాయల చెక్కును సర్పంచ్ పంజ స్వామి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని ఆయన తెలియజేశారు. గ్రామంలో ఎవరైనా కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకున్న వారు వారి వర్జినల్ బిల్స్ డిశ్చార్జ్ సమ్మర్ను తమకు ఇస్తే సీఎం సహాయ నిధి ద్వారా పరిహారం అదేవిధంగా చూస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాశం యేసు ,కొలూరి భాస్కర్ రెడ్డి, మార్పాక కనకయ్య, పి ఎల్లయ్య, గాడి అఖిల్ ,గొల్లపల్లి రవి, రాములు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ఒత్తిడీలకు తలొగ్గిన ఎస్సై!

- కావాలనే కక్ష సాధింపుతో కేసు పెట్టించారు - పోలీసుల తీరును తప్పుపట్టిన సిఐటియు
- పెద్దేముల్ ఎస్సైపై చర్యలు తీసుకోవాలి సిఐటియు డిమాండ్



**తాండూరు జూన్ 13 ప్రజా జ్యోతి :** రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న ఘటనలో పోలీసులను అడ్డుపెట్టుకొని రాజకీయ రంగు పూశారని సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ విమర్శించారు. పెద్దెముల్ మండలం మంబాపూర్ గ్రామంలో ఈ నెల 2న జరిగిన బుల్లెట్ బైక్, స్కూటీ డీ కొన్న సంఘటనలో ఓ యువకుడిపై తప్పుడు కేసు పెట్టి కావాలని హత్యాయత్నం కేసు నమోదు చేశారని విమర్శించారు. అనిర్వేష్ అనే యువకుడుని కావాలని ఇరికించేందుకు రాజకీయ కుట్రలను అడ్డుపెట్టుకొని అక్రమంగా కేసులో ఇరికించి రిమాండ్ చేసిన యువకుడి భవిష్యత్తును నాశనం చేసిన పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు అండగావలసిన ఉండాల్సిన పోలీసులు ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతూ అక్రమ కేసులలో అమాయకులని బలి పశువులను చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే వికారాబాద్ జిల్లా ఎస్పీ స్పందించి యువకుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## కోటపల్లి పోలిస్టేషన్‌ను తనకి చేసిన డిఎస్పీ



**కోటపల్లి జూన్ 13(ప్రజా జ్యోతి) :** శనివారం రోజున కోటపల్లి మండల కేంద్ర పోలిస్టేషన్ డీఎస్పీ అంజయ్య తనిఖీ చేశారు, స్టేషన్ రికార్డులను పరిశీలించి సిబ్బందితో కలిసి మాట్లాడారు, పోలీసుస్టేషన్ లో ఉన్నటువంటి సమస్యలపై చర్చించారు, అనంతరం సీసీ కెమెరాల గురించి కూడా చర్చిస్తూ మండల పరిధిలోని ప్రజలందరినీ అప్రమత్తంగా ఉండేలా చూడాలని గొడవలు కాకుండా ప్రశాంతమైన వాతావారంలో ప్రజలు జీవించేలా చూడాలని ప్రజా సంక్షేమమే మన బాధ్యతని తెలిపారని స్థానిక ఎస్సై శైలజ తెలిపారు.

## అన్నదానం అద్భుత యజ్ఞం

- 188 వారాలుగా హోప్ ఫౌండేషన్ సేవలు
- హోప్ ఫౌండేషన్ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్





**శేరిలింగంపల్లి, జూన్ 13 (ప్రజాజ్యోతి) :** పేదవాడి ఆకలి తీర్చడాన్ని మించిన సేవ మరొకటి లేదని, హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 188 వారాలుగా నిర్విరామంగా అన్నదాన యజ్ఞాన్ని నిర్వహించడం అద్భుతమని హోప్ ఫౌండేషన్ సభ్యులు కొనియాడారు. చందానగర్ పరిధిలో శనివారం హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శనివారం క్రమం తప్పకుండా ఇంతమందికి అన్నం పెట్టడం సామాన్య విషయం కాదని, నిర్వాహకుల సేవాభావం, అంకిత భావం ఎందరికో ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు. ఆకలితో అలమటించే వారికి అన్నం పెట్టి ఆదుకోవడం గొప్ప మానవతా వాదమని పేర్కొన్నారు. వారాంతపు అన్నదానంలో భాగంగా శనివారం వేలాది మంది అన్నార్తులు తరలిరాగా, రుచికరమైన భోజనాన్ని వడ్డించారు. ఇంత పెద్ద ఎత్తున జనం తరలివచ్చినా, ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా, క్రమశిక్షణతో అందరికీ అన్నప్రసాదం అందేలా ఫౌండేషన్ ప్రతినిధులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఆకలితో వచ్చిన వారి కడుపు నింపి, వారి ముఖాల్లో ఆనందం చూడటమే లక్ష్యంగా ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఘాలి కృష్ణ, అపర్ణ, అన్నె సందీప్ హోప్ పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ నాయకత్వంలో సుశక్త భారత నిర్మాణం

- 12 ఏళ్ల పాలనలో అభివృద్ధి, సుపరిపాలనకు కొత్త దిశ
- భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ పోలాకి



**కూకట్ పల్లి, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాలుగా భారతదేశం అభివృద్ధి, సుపరిపాలన, సంస్కరణల దిశగా వేగంగా ముందుకు సాగుతోందని భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ పోలాకి పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, "సేవ, సుపరిపాలన, సంక్షేమం సంస్కరణలు" అనే లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రతి వర్గం ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. "సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయత్న్" అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ మోదీ ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలు, యువత, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం అనేక ప్రజాహిత పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. గత 12 ఏళ్లలో దేశంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక పురోగతి, జాతీయ భద్రత రంగాల్లో విశేషమైన మార్పులు చోటుచేసుకున్నాయని ఆయన అన్నారు. రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, డిజిటల్ సేవల విస్తరణతో దేశం అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠను మరింత పెంచడంలో ప్రధాని మోదీ కీలక పాత్ర పోషించారని కిషోర్ కుమార్ పోలాకి తెలిపారు. ప్రపంచ దేశాలతో సత్సంబంధాలను బలోపేతం చేస్తూ, భారతదేశాన్ని ప్రపంచ వేదికపై శక్తివంతమైన దేశంగా నిలబెట్టారని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగడం మోదీ ప్రభుత్వ దూరదృష్టి, సమర్థవంతమైన పాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా, యూపీఐ, స్టార్టప్ ఇండియా వంటి కార్యక్రమాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. అలాగే, భారతదేశ చరిత్రలో అత్యధిక కాలం ఎన్నికైన ప్రధానమంత్రిగా పనిచేసిన జవహర్లాల్ నెహ్రూ పదవీకాల రికార్డును అధిగమించి, అత్యధిక కాలం సేవలందించిన బీజేపీ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ కొత్త చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలియజేస్తూ, దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా అభివృద్ధి, సంక్షేమం, జాతీయ గౌరవాన్ని మరింత పెంపొందించే దిశగా కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## సామాజిక భాగస్వామ్యంతో కూకట్‌పల్లి జోన్‌లో పలు గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల నిర్మూలన

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత
- కూకట్ పల్లి డీసీ ఆంజనేయులు



**కూకట్ పల్లి, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** సైబరాబాద్ 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి జోన్ పరిధిలో గుర్తించిన పలు గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు ప్రజల భాగస్వామ్యం, సమన్వయం, పారిశుద్ధ్య సిబ్బంది కృషితో విజయవంతంగా నిర్మూలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజల సహకారంతో పాటు పారిశుద్ధ్య సిబ్బంది, రామ్‌కీ సంస్థ సిబ్బంది చురుకుగా పాల్గొని పలు గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లను లక్ష్యంగా తీసుకొని శుభ్రపరిచారు. అనంతరం ఆ ప్రదేశాలను పూలతో, రంగవల్లులతో అలంకరించి పరిశుభ్రమైన వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల నిర్మూలనపై హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాల్లో చెత్త వేయకుండా పరిశుభ్రతను కాపాడేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కూకట్ పల్లి డీసీ ఆంజనేయులు మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాల కోసం పౌరుల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. రోడ్లపై చెత్త వేయకుండా, పారిశుద్ధ్య సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు. సమాజం, పారిశుద్ధ్య సిబ్బంది, స్థానిక సంస్థల సమిష్టి కృషితో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నగర నిర్మాణం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.

## ఎకోటౌన్(డంపింగ్ యార్డు)పై పోరాటానికి

# మంచి రెడ్డి కిషన్ రెడ్డి మద్దతు

- స్పందించకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరిక
- ఉధృత రూపం దాల్చుతున్న బండ రావిరాల గ్రామస్తుల ఆందోళన





**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్13(ప్రజా జ్యోతి) :** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని బండరావిరాల గ్రామ సర్వే నంబర్ 268 లో 494 ఎకరాలలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఎకో టౌన్ (డంపింగ్ యార్డు) కు వ్యతిరేకంగా స్థానిక ప్రజలు తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేసేందుకు సమాయత్తమవుతున్నారు. ఈ నేపథ్యంలో డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా తాము చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుతూ బండరావిరాల గ్రామ సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులు శుక్రవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తాజా మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని వారి నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామస్తుల వినతిపై మాజీ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ కారణంగా సమీప కాలనీల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొని అవకాశం ఉంటుందని, డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్త నుండి వెలుపడే దుర్వాసనతో పాటు విషవాయులు గాలిలో కలవడంతో ప్రజలు అనారోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు ఉంటాయన్నారు. డంపింగ్ యార్డులు చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించకపోవడం వల్ల మిథేన్ కార్బన్డయాక్సైడ్ వంటి వాయువులు విడుదలవుతాయని, ఇవి గాలి నాణ్యతను దెబ్బతీసి శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు కారణమయ్యే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా చిన్నారులు వృద్ధులు ఆస్తమా బాధితులు ఎక్కువ ఇబ్బందులు పడతారని పేర్కొన్నారు. అలాగే వర్షాకాలంలో చెత్త నుండి వెలుపడే కలుషిత ద్రవాలు భూగర్భ జలాల్లో కలిసి ప్రమాదం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీంతో తాగునీటి వనరులు కలుషితమై ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో దోమలు ఈగలు ఎలుకలు సంఖ్య పెరగడంతో డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం కూడా ఉంటుందన్నారు. రాత్రి వేళల్లో దుర్వాసన మరింత ఎక్కువగా ఉంటూ ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా గ్రామ ప్రజలు చేస్తున్న న్యాయపరమైన పోరాటానికి తన పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ విషయమై అధికారులు తక్షణమే స్పందించి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే, ప్రజలతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఇంత జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఈ విషయంపై ఆయన అనుసరిస్తున్న వైఖరి సరైనది కాదంటూ మంచిరెడ్డి కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యంతో ఆడుకునేలా నివాస ప్రాంతాల వద్ద డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయడం సరికాదని అన్నారు. ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని వారి బాధను అర్థం చేసుకొని డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకునేలా స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపాలని లేని పక్షంలో ప్రజలు చేసే ఆందోళన ఫలితం ఎలా ఉంటుందో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా బండ రావిరాల సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ తమకు పదవులు ముఖ్యం కాదని ప్రజల సంక్షేమమే ముఖ్యమన్నారు. ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రజలకు ఓపిక సహనం ఎక్కువగా ఉంటుందని, ఆ సహనం కాస్తా ఆగ్రహ జ్వాలలను రగిలించక ముందే అధికారులు ప్రజా ప్రతినిధులు మేల్కొని ఏ కోటౌన్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలన్నారు. ప్రజల ఆగ్రహం లో నుండి పుట్టే ప్రళయాగ్ని ఆపడం ఎవరి తరం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూస శంకర్ ముదిరాజ్, వార్డు సభ్యులు నేమురగోముల మహేష్, కన్నె భరత్ యాదవ్, ఏర్పుల హరికృష్ణ, కందికంటి అనూష ప్రవీణ్, గుండ్ల భవాని శివ ముదిరాజ్, గ్రామ యువ నాయకులు కవాడి దయాకర్ రెడ్డి, గుండ్ల సతీష్ యాదవ్, కొత్త శ్రీకాంత్ గౌడ్, ఒంగూరి రమేష్, గుండ్ల శ్రీకాంత్, గుండ్ల మల్లేష్, కవాడి ఉదయ్ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో

# 7 మంది బంగ్లాదేశ్ జాతీయులు అరెస్ట్

- జోగిపేట డిపోర్టేషన్ సెంటర్ కు తరలింపు




**కుత్బుల్లాపూర్ జూన్ 13(ప్రజా జ్యోతి) :** విశ్వసనీయ సమాచారం మరియు నమ్మదగిన నిఘా వర్గాల సమాచారం ఆధారంగా, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది గజులరామారం--జీడిమెట్ల ప్రాంతంలోని హెచ్‌ఏఎల్ ఏరియాలో ఉన్న ఒక అద్దె ఇంట్లో కొంతమంది బంగ్లాదేశ్ జాతీయులు అక్రమంగా నివసిస్తున్నట్లు గుర్తించారు. ఈ సమాచారంపై చర్య తీసుకుంటూ, జీడిమెట్ల పీఎస్ ఎస్‌హెచ్ఓ తన బృందంతో కలిసి ఆ ప్రదేశంలో సోదాలు నిర్వహించి ఏడుగురు (07) బంగ్లాదేశ్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో, అదుపులోకి తీసుకున్న వ్యక్తులలో ఎవరి వద్దా భారతదేశంలో ఉండేందుకు అనుమతించే చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్టులు, వీసాలు లేదా ఇతర ప్రయాణ పత్రాలు లేవని తేలింది. ప్రాథమిక దర్యాప్తులో వారు భారతదేశంలోకి అక్రమంగా ప్రవేశించి దేశంలోని వివిధ ప్రాంతాల్లో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లు వెల్లడైంది.

దీంతో ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. కుత్బుల్లాపూర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) మరియు శ్రీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, వారిపై తగిన నిర్బంధ మరియు కదలికల నియంత్రణ ఉత్తర్వులను పొందారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులను మెదక్ జిల్లా జోగిపేటలోని డిపోర్టేషన్ సెంటర్‌కు తరలిస్తున్నారు. నిర్దేశించిన చట్టపరమైన విధానం ప్రకారం వారి బహిష్కరణ ప్రక్రియను ప్రారంభించారు. సంబంధిత అధికారులచే అవసరమైన లాంఛనాలు మరియు ధృవీకరణ పూర్తయిన తర్వాత, వారిని బంగ్లాదేశ్‌కు బహిష్కరించి, వారి స్వస్థలాలకు తిరిగి పంపిస్తారు. ఈ ఆపరేషన్ లో ఎస్ఓటి కూకట్పల్లి జోన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఆర్జీకే సమస్యలపై ఎమ్మెల్యే వివేకానంద, మాజీ కార్పొరేటర్ జగన్ పర్యటన

తాగునీరు, డ్రైనేజీ, చిరు వ్యాపారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం





**కుత్బుల్లాపూర్, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప (ఆర్జీకే) సదాయంలో నెలకొన్న పలు సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, స్థానిక మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ శనివారం కాలనీలో పర్యటించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధర్మారపు అంజయ్య, ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, కాలనీ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ప్రధానంగా తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల ఏర్పడుతున్న సమస్యలు, అలాగే జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారుల షాపుల తొలగింపు, సంక్షేమ సంఘం భవన నిర్మాణం, రోడ్లు తదితర అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల నుంచి వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ సంబంధిత అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించి కాలనీ ప్రజలకు ఉపశమనం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. చిరు వ్యాపారుల సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే, ఉపాధి కోసం చిన్న చిన్న షాపులు నిర్వహిస్తున్న వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వారి జీవనోపాధి దెబ్బతినకుండా పరిష్కారం చూపాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని, అలాగే చిరు వ్యాపారుల సమస్యను సానుకూలంగా పరిశీలించి వారికి ఇబ్బందులు కలగకుండా చూడటానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, చిరు వ్యాపారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు విజయవంతం చేయాలి



**తాండూరు జూన్ 13 ప్రజా జ్యోతి :** ఈ నెల 20 నుంచి మూడు రోజులపాటు జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యు. బుగ్గప్ప, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం రోజు పెద్దేముల్ మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలతో కలిసి జిల్లా మహాసభల కరపత్రం విడుదల చేశామని చెప్పారు. ఈనెల 20 నుంచి మూడు రోజుల పాటు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరగనున్నాయని చెప్పారు. ఇట్టి మహాసభలకు జిల్లా లోని వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక సంఘం ప్రతినిధులు ఉపాధ్యాయ కూలీలు తదితరులు ఉన్నారు.

## ఫిర్యాదు చేయనీకే వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మెలగాలి



**బంట్వారం జూన్ 13 (ప్రజాజ్యోతి) :** బంట్వారం పోలీస్ స్టేషన్ ను శనివారం వికారాబాద్ జిల్లా డీఎస్పీ అంజయ్య ఆకస్మితంగా తనిఖీ చేశారు, రికార్డులను పరిశీలించి, కేసులు పెండింగ్ లేకుండా చూడాలని, ఫిర్యాదు చేయనీకే వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మెలగాలని పోలీస్ సిబ్బందికి సూచించారు, కేసుల నమోదు ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఎస్ఐ విమలను ఆదేశించారు, అనంతరం మండలంలోని రౌడీషీటర్లను పిలిపించి సమాజంలో బాధ్యతయుతంగా మంచి ప్రవర్తనతో ఉండాలని అన్నారు, ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను గుర్తించి బాధితులకు అప్పగించారు, ఈ కార్యక్రమంలో ఎస్ఐ విమల, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరన్ కోట్ జర్నప్ప కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**తాండూరు జూన్ 13 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాండూరు ఏఎంసి డైరెక్టర్ జర్నప్ప తల్లి బోనమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, స్థానిక సర్పంచ్ రాజ్ కుమార్ జర్నప్ప ఇంటికి వెళ్ళి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జర్నప్ప కుటుంబ సభ్యులను ఓ దర్చారు. ఎమ్మెల్యేతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు స్థానిక ప్రజలు బంధువులు ఉన్నారు.

## వడ్లధాన్యం గోదాంలో నిల్వకు ఏర్పాట్లు

- మూడు నెలల పాటు భద్రపరిచే చర్యలు
- ధాన్యానికి నైట్ వాచ్ మెన్ కాపలా
- సొసైటీ సీఈవో వెంకటయ్య



**బషీరాబాద్ జూన్ 13 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలంలో ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాల నుంచి సేకరించిన వరి ధాన్యాన్ని భద్రంగా నిల్వ ఉంచేందుకు చర్యలు చేపట్టనున్నట్లు నవాంద్గి సొసైటీ సీఈవో వెంకటయ్య తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం బస్తాలను నవాంద్గి సొసైటీ పక్కన ఉన్న గోదాంలో మూడు నెలల పాటు నిల్వ ఉంచేందుకు ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ధాన్యం నాణ్యత దెబ్బతినకుండా గోదాంలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గౌదాంలో నిల్వ ఉంచిన ధాన్యాన్ని రక్షించేందుకు ప్రత్యేకంగా నైట్ వాచ్ మెన్ నియమించనున్నట్లు తెలిపారు రైతులు ఆందోళన చెందనవసరం లేదు ధాన్యాన్ని పూర్తి భద్రతతో సమరక్షించేలా చర్యలు తీసుకుంటామని సీఈవో వెల్లడించారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

కరీంనగర్ బ్యూరో,జూన్ 13 ( ప్రజాజ్యోతి )
మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో కరీంనగర్ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొద్దిసేపు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆగారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్





గౌష్ ఆలం, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి జిల్లాలోని తాజా పరిస్థితులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు.జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆర్డీవో షర్మిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కరాటే లో శిక్షణ పూర్తి చేసుకున్న చిన్నారులకు సర్టిఫికెట్లు,

ఎండపల్లి, జూన్ 13, ప్రజా జ్యోతి
మండలంలోని కొత్తపేటలో జెఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కరాటే కుంగ్ ఫూ లో వివిధ స్థాయిల్లో శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 25



మంది చిన్నారులకు ,ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్ఐ పి ఉదయ్ కుమార్,గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి,మాస్టర్ రమేష్ చేతుల మీదుగా సర్టిఫికెట్లతో పాటు బెల్టులను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల్లో శారీరక మానసిక సమతుల్యతకు సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన ఆత్మవిశ్వాసాన్ని కూడగట్టుకునేందుకు కరాటే కుంగ్ ఫు దోహదం చేస్తాయన్నారు,ఈ కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న చిన్నారుల తల్లిదండ్రులతో పాటు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## ప్రభుత్వ పాఠశాలల్లో బీజేపీ శ్రేణుల శ్రమదానం

కథలాపూర్, జూన్ 13 (ప్రజాజ్యోతి):
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు కథలాపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో "మన బడి – మన బాధ్యత"



కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షుడు రాచమడుగు వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో శనివారం పార్టీ శ్రేణులు స్వచ్ఛతతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో తరగతి గదులు, బెంచీలు, బ్లాక్‌బోర్డులు, పాఠశాల ఆవరణను శుభ్రంచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందించేందుకు సమాజం భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్, నరేడ్ల రవి, జలంధర్, నరేష్, బీజేపీ సర్పంచులు, ఉపసర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బై-బ్యాక్ విత్తనోత్పత్తితో రైతులకు భరోసా: ఏవో యోగితకథలాపూర్,

జూన్ 13(ప్రజాజ్యోతి):
బై–బ్యాక్ విత్తనోత్పత్తి విధానం రైతులకు ముందస్తు ధరల హామీతో పాటు మార్కెట్ భద్రత కల్పిస్తుందని ఏవో యోగిత తెలిపారు. శనివారం కథలాపూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతులు తప్పనిసరిగా లిఖితపూర్వక ఒప్పందాలతోనే విత్తనోత్పత్తి చేపట్టాలని, అనధికారిక ఒప్పందాలను నమ్మవద్దని సూచించారు. ఎల్–నినో ప్రభావం నేపథ్యంలో మార్కెట్‌లో డిమాండ్ ఉన్న సన్న రకాల వరి వంగడాలను సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.



## కలెక్టరేట్ ను అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయండి..

- యుద్ధ ప్రాతిపదికన పనులన్నీ పూర్తి కావాలి..
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో,జూన్ 13 ( ప్రజాజ్యోతి )
కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవనాన్ని అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శనివారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంతో కలిసి నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రధాన గేటు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్, రోడ్లు–భవనాల శాఖ అధికారులకు, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందే అన్ని అభివృద్ధి, మౌలిక సదుపాయాల పనులు పూర్తవ్వాలని స్పష్టం చేశారు.

అనంతరం ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో



సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని హెలిప్యాడ్ నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు ఉండే రోడ్డు మార్గాన్ని పరిశీలించి, రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, ప్రోటోకాల్ ఏర్పాట్లు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ ఈఈ నరసింహాచారి, కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకటస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మనబడి - మన బాధ్యత

భీమారం జూన్13 ప్రజా జ్యోతి
కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "మనబడి – మన బాధ్యత" కార్యక్రమాన్ని భీమారం మండలంలో నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు ఈ కార్యక్రమం చేపట్టారు.భీమారం మండల బీజేపీ శాఖ తరఫున నాగం శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగంగా రాగోజీపేట, వెంకట్రావుపేట, మోత్కరావుపేట, గోవిందరం, దేశాయిపేట, రాజలింగంపేట, మన్నెగూడెం, ఈదుల లింగంపేట, రంగాపూర్ గ్రామాల పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాల ఆవరణలు, తరగతి గదులను ఊడ్చి, కడిగి శుభ్రపరిచారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పరిశుభ్రమైన విద్యా వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కారండ్ల మధుకర్, పార్లమెంట్ కో–కన్వీనర్ క్యాతం





దశరథ్ రెడ్డి, సర్పంచ్‌లు, సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ పాఠశాల – మన బాధ్యత కార్యక్రమంలో బీజేపీ నాయకుల పాల్గొనడం

ముస్తాబాద్, జూన్ 13 ( ప్రజా జ్యోతి): ముస్తాబాద్ పట్టణంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలన పూర్తైన సందర్భంగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు ముస్తాబాద్ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన "స్వచ్ఛ పాఠశాల – మన బాధ్యత" కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ మల్లారపు సంతోష్ రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, బీజేపీ జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, కరెడ్ల మల్లారెడ్డి, మీస స్వామి, పున్నం అనిల్, వార్డు సభ్యులు మర్గల వేణుగోపాల్, గంగాల రాజేష్, యాదగిరి, రంజాన్ వెంకటేష్, శ్రీ నర్సింలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని నాయకులు తెలిపారు.



## మన బడి – మన బాధ్యత, స్వచ్ఛ పాఠశాలే మన లక్ష్యం

గంభీరావుపేట జూన్ 13 ( ప్రజా జ్యోతి); కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరియు భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డబోయిన గోపి గారి ఆదేశాల మేరకు శనివారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలోని బాలుర పాఠశాలలో మనబడి – మన బాధ్యత, స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్, బిజెపి నాయకులతో కలిసి నిర్వహించారు.
అనంతరం వారు మాట్లాడుతూ, పాఠశాల మన భవిష్యత్తుకు పునాది. మనబడి పరిశుభ్రంగా ఉంటేనే విద్యార్థుల ఆరోగ్యం బాగుంటుంది.శుభ్రమైన పాఠశాల మంచి ఆలోచనలకు దారి తీస్తుంది. ప్రతి విద్యార్థి, యువత మరియు ఉపాధ్యాయుడు, తల్లిదండ్రులు కలిసి స్వచ్ఛత కోసం కృషి చేయాలి. స్వచ్ఛ పాఠశాల – ఆరోగ్య భారతానికి అడుగు



మనబడి శుభ్రంగా ఉంచుదాం – మన భవిష్యత్తును నిర్మిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవ స్ఫూర్తి జిల్లా కోకన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ నాయకులు సర్వోత్తమ్ దేవేందర్ యాదవ్ చంద్రం యాదవ్ శ్రీనివాస్ చారి నవీన్ స్వామి నాయకులు పాల్గొన్నారు.

## పల్లిమక్త లో వడ్ల కొనుగోలు కేంద్రం ఇంచార్జి లకు ఘన సన్మానం.

కొనరావుపేట, జూన్.13(ప్రజాజ్యోతి) కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ దాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహిస్తున్న నిర్వహించిన వడ్ల కొనుగోలు కేంద్రంలో ఇన్చార్జిలను గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలుపుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా ప్యాక్స్ ఆధ్వర్యంలో రైతులకు సేవలందిస్తూ ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్, ఉప సర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు మోకానపెల్లి బాలరాజు, చిద్రవేణి నరేష్, రైతులు ఎనగంటి కిషన్, జిన్న రాజయ్య, నరసయ్య, దేవయ్య, రజనీకాంత్, తదితరులు ఉన్నారు.



## చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ లో బిజెపి స్వచ్ఛత కార్యక్రమం

చొప్పదండి, జూన్ 13(ప్రజా జ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని, బీజేపీ జాతీయ నాయకత్వం పిలుపు మేరకు చొప్పదండి బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో శనివారం "మన బడి – మన బాధ్యత", "స్వచ్ఛత అభియాన్" కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లాకోశాధికారి వైద రామానుజం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఉదయం 'టిఫిన్ బైఠక్' నిర్వహించిన అనంతరం, పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా రామానుజం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రత, విద్యార్థుల పునఃచేరిక, విద్యాభివృద్ధిపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ,13 వ వార్డ్ కౌన్సిలర్ జిట్టా మంగ కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శి చల్లా అనూష్, బీజేవైఎం జిల్లా నాయకులు మంచికట్ల మల్లేశ్,సమర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు తాడూరి రామకృష్ణ,అర్థవెల్లి శ్రీనివాస్,కోటగిరి ప్రశాంత్,అనుకారి సాయికృష్ణ, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు గంగు సంపత్,మహిళ మోర్చ అధ్యక్షురాలు పెంచికాల రమదేవి,ఓబిసి మోర్చా అధ్యక్షుడు అమరగొండ తిరుపతీ,కిసాన్ మోర్చా అధ్యక్షుడు ,మనిష్ రెడ్డి, ఎగురుల అంజయ్య,అనుమాండ్ల కోటేశ్ ,సిరిపురం గంగారం,జాగిరి రాజేందర్ ,పోనాల అజయ్ తో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రమదానం చేశారు.



## మాచాపూర్ లో మనబడి - మన బాధ్యత కార్యక్రమం

మేడిపల్లి జూన్ 13 ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం మాచాపూర్ గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలో "మనబడి – మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచేందుకు శ్రమదానం చేసి, విద్యార్థులకు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాలల అభివృద్ధి, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ




తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోయిని రఘు, పెద్దిరాజం, శంకర్, రాజేందర్, లక్ష్మీరాజం, నరసయ్య, రాజారెడ్డి, శంకర్, బబ్లు, అనుదీప్, నర్సయ్య, మహేష్, రాజేశం, రాకేష్, మనోజ్, అభి, రస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ పాలనకు 12 ఏళ్లు – స్వచ్ఛ పాఠశాల కార్యక్రమంతో సేవా సంకల్పాన్ని చాటిన బీజేపీ నాయకులు

ముస్తాబాద్, జూన్ 13 ( ప్రజా జ్యోతి ):
నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఆవునూర్ జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ ప్రాథమిక



పాఠశాలల్లో "స్వచ్ఛ పాఠశాల – మన బాధ్యత" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముస్తాబాద్ మండల బీజేపీ నాయకులు పాఠశాల ప్రాంగణాలను శుభ్రపరిచి, విద్యార్థులకు పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాలల అభివృద్ధి, పరిశుభ్ర వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడంలో సమాజం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## ఒల్లేపు దేవయ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రానికి అభినందనలు – ఒల్లేపు చందు గారికి ఘన సత్కారం

ముస్తాబాద్, జూన్ 13 ( ప్రజా జ్యోతి ):
ముస్తాబాద్ మండల ఒడ్డెర సంఘం అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు ఒల్లేపు చందు , తన తండ్రి ఒల్లేపు దేవయ్య గారి జ్ఞాపకార్థం వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు సుమారు మూడు నెలల పాటు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజాసేవలో ఆదర్శంగా నిలిచారు.
ఈ సందర్భంగా చందు ను శాలువాతో సత్కరించి అభినందించారు.




ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు నాయకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సురేందర్ రావు , పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి , మాజీ సర్పంచ్ నల్ల నరసయ్య , సీనియర్ నాయకులు చెవుల మల్లేష్ , కొండ శ్రీనివాస్ , రాచమడుగు సంతోష్ రావు , గూడూరు భరత్ , మిడిదొడ్డి శరయ్య , శీలం స్వామి , దోరగోల్ల బాలయ్య , తాళ్ళ రాజు , శీలం వెంకటేష్ పాల్గొన్నారు.

## మనబడి మన బాధ్యత



వేములవాడ,జూన్,13:ప్రజాజ్యో తి.
కేంద్రమంత్రి బండి సంజయ్ పిలుపుమేరకు శనివారం రోజున వేములవాడ రూరల్ మండలం లోని మర్రిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల యందు పాఠశాల పరిసరలను తరగతి గదులను బీజేపీ నాయకులు శుభ్రం చేశారు కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ మండల కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్ బూత్ అధ్యక్షుడు లక్కం తిరుపతి బిజెపి సీనియర్ నాయకులు గోపు రమేష్ సుంకరి హరీష్ సుంకరి వంశీకృష్ణ సుంక మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## రాచర్లతిమ్మాపూర్ గ్రామ సమస్యల గురించి బండి సంజయ్ కి విజ్ఞప్తి....

ఎల్లారెడ్డిపేట మే 13( ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బిజెపి గ్రామ వార్డు సభ్యుడు గ్రామంలోని సమస్యల గురించి నీటి ఎద్దండి దృష్ట్యా బోర్లు బోరుబావులు, మినీ వాటర్ ట్యాంకులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తూ కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లారు .మంత్రి మాట్లాడుతూ సానుకూలంగా స్పందించి తొందర్లోని సమస్య పరిష్కారం కృషి చేస్తానని హామీ ఇచ్చారు . గ్రామ శాఖ అధ్యక్షుడు దండు నవీన్ గ్రామ వార్డు సభ్యులు కన్నబోయిన ప్రకాష్ తదితరులు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.



# జువ్వా లక్ష్మీనారాయణ ధన్యజీవి



**సత్తుపల్లి జూన్13(ప్రజా జ్యోతి)** వ్యవసాయ కుటుంబంలో జన్మించి, ఉపాధ్యాయునిగా కవిగా భిన్న రంగాలలో కృషిచేసిన జువ్వా లక్ష్మీనారాయణ ధన్యజీవి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ సత్తుపల్లి యూనిట్ అధ్యక్షులు ఎస్.కేశవరెడ్డి అన్నారు. శనివారం సత్తుపల్లి లో జి.వి.రమణ నిర్వహణలో జరిగిన సంతాప సమావేశంలో తొలుత లక్ష్మీనారాయణ మృతి పట్ల నివాళి ఘటించి, మౌనం పాటించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న పలువురు లక్ష్మీనారా యణతో తమకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయునిగా తన బాధ్యతలను నిర్వర్తించి ఉద్యోగ విరమణ అనంతరం,సాహిత్యం పట్ల ఆకర్షితుడై పలు పుస్తకాలు రచించి,ప్రచురించారని అన్నారు. కవిగా సామాజిక బాధ్యతను సైతం స్వీకరించి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని ఆయన గురించి పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు కేశవరెడ్డి, ఏ.యస్.ప్రకాశరావు, జి.కృష్ణయ్య, చెన్నారెడ్డి, సాంబశివరెడ్డి, చల్లగుళ్ల అప్పారావు, బూరుగు దాసు, నల్లంటి నర్సయ్య, జి.వి.రమణ, మధుసూదన రాజు, రామిశెట్టి సుబ్బారావు,సుందరయ్య,సాధు యోగానంద్ తదితరులు పాల్గొని తమ సంతాపాన్ని తెలియచేసారు.

## చింతకాని మండలంలో పలు
# కార్యక్రమాల్లో పాల్గొన్న లింగాల కమల్ రాజు



**చింతకాని జూన్13 ప్రజాజ్యోతి** మధిర నియోజకవర్గం చింతకాని మండలంలోని నాగులవంచ రైల్వే కాలనీ మరియు తిర్లాపురం గ్రామాల్లో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించిన ఖమ్మం జిల్లా ఎక్స్ జడ్పీ చైర్మన్ బిఆర్ ఎస్ పార్టీ మధిర నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ లింగాల కమల్ రాజు ముందుగ నాగలవంచ రైల్వేకాలని మాజీ సర్పంచ్ పరిటాల యలమంద నాయనమ్మ మరణించినందున వారిని పరామర్శించి



వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు అనంతరం తిర్లాపురం మాజీ సర్పంచ్ బండి రామారావు గారి తండ్రి బండి వెంకటేశ్వర్లు దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బండి వెంకటేశ్వర్లుకు చింతకాని
# మండల మీడియా సభ్యులు ఘన నివాళులు



**చింతకాని జూన్ 13 ప్రజాజ్యోతి :** చింతకాని మండలం తిర్లాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకులు బండి రామారావు తండ్రి, దివంగత బండి వెంకటేశ్వర్లు దశదిన ఖర్మ కార్యక్రమం శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చింతకాని మీడియా సభ్యులు అంబటి శాంతయ్య,శెట్టి సురేష్ , గడ్డం విజయ్,వేర్పుల కోటేశ్వరరావు,సందీప్ రెడ్డి,తిర్లాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తదితరులు బండి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి,బండి వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.గ్రామ అభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ పలువురు నివాళులు అర్పించారు.

# గూడెం యువకుడికి రాష్ట్రస్థాయి గౌరవం

## – ఆచార్య జయశంకర్ అవార్డు అందుకున్న దూడపాక వికాస్



**కొత్తగూడెం, జూన్ 13 ( ప్రజాజ్యోతి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన యువకుడు దూడపాక వికాస్ రాష్ట్రస్థాయి గౌరవాన్ని అందుకున్నారు. తెలుగు వెలుగు జాతీయ సాహితీ వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మహోత్సవంలో ఆయనకు ప్రతిష్ఠాత్మక ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అవార్డును ప్రదానం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలువురు దరఖాస్తు చేసుకున్నప్పటికీ కొత్తగూడెంకు చెందిన దూడపాక వికాస్ ఈ అవార్డుకు ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. తాను చేసే ప్రతి పనిలో కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, సహకారం ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు జాతీయ సాహితీ వేదిక చైర్మన్ విశ్వకళారత్న బ్రహ్మశ్రీ పోలోజు రాజ్‌కుమార్ ఆచార్యులు, కాసుల కిరణ్‌కుమార్, డాక్టర్ వనపర్తి పద్మావతి, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి డాక్టర్ వంగాల శాంతికృష్ణ ఆచార్య, గిన్నిస్ వరల్డ్ రికార్డర్ అప్పినపల్లి భాస్కరాచార్యులు, సినీ దర్శక, నిర్మాతలు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. కొత్తగూడెంకు చెందిన యువకుడు రాష్ట్రస్థాయి అవార్డు అందుకోవడంతో స్థానికులు, మిత్రులు, శ్రేయోభిలాషులు వికాస్‌ను అభినందించారు.

## ఏకగ్రీవంగా భద్రాచలం
# ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ కొత్త కమిటీ ఎన్నిక

## – అధ్యక్షుడు పోకల శ్రీనివాస్, కార్యదర్శి చెట్టి జస్వంత్

**భద్రాచలం టౌన్, జూన్ 13 ప్రజాజ్యోతి,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ రెండవ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ మేరకు నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సుమారు 20 మంది ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కుప్పాల నాగరాజు, గౌరవ సలహాదారులుగా పూనెం ప్రదీప్ పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నిక ప్రక్రియలో కీలక పదవులను భర్తీ చేశారు. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా పోకల శ్రీనివాస్ (ఎ6 న్యూస్), కార్యదర్శిగా చెట్టి జస్వంత్ (99 టీవీ క్రైమ్ బ్యూరో), కోశాధికారిగా లంకా రాజేష్ (రాజ్ న్యూస్), ఉపాధ్యక్షుడిగా తమ్మల్ల రాజేష్ ( 7 న్యూస్), సహాయ కార్యదర్శిగా పోలిశెట్టి రాజు (స్వతంత్ర టీవీ) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మొదటి కమిటీకి సభ్యులంతా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో అందరికీ అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలను ప్రెస్ క్లబ్ దృష్టికి తీసుకురావాలని, మీడియా ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని వారు పేర్కొన్నారు.





## బాసర ట్రిబుల్ ఐటీలో
# సీటు సాధించిన ఎక్సలెంట్ విద్యా కుసుమం

- మాకు మేమే సాటి మాకు లేరు ఎవరు పోటీ
- పోటీ పరీక్షలలో ముందువరుసలో ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థులు
- మొన్న పాలిసెట్లో 72వ స్టేట్ ర్యాంక్ సాధించిన త్రిశాంత్
- నేడు ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన షణ్ముఖ ప్రియా
- విద్యార్థినిని సత్కరించి అభినందనలు తెలిపిన చైర్మన్ యూసఫ్ షరీఫ్



**పినపాక, జూన్ 13 (ప్రజాజ్యోతి)** కృషితో నాస్తి దుర్భిక్షం అన్నట్లుగా.. విద్యార్థి పట్టుదల ఉపాధ్యాయుడి నాణ్యమైన బోధన ఈ రెండు కలిసిన వేళ లక్ష్యం తమ చెంతకు చేరుతుంది. దీనికి నిదర్శనమే ఎక్సలెంట్ భాషా హై స్కూల్ వ ప్రతి పోటీ పరీక్ష లోను మాకు మేమే సాటి మాకు లేరు ఎవరు పోటీ అని విజయాలను తమ ఖాతాలో వేసుకుంటున్న ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థులు. మొన్నటికి మొన్న పాలిసెట్లో త్రిశాంత్ స్టేట్ 72వ ర్యాంకు సాధించిన విషయం మరువక ముందే నేడు వెలువడిన ట్రిబుల్ ఐటీ ఫలితాల్లో ఆర్ జి యు కె టి బాసరలో సీటు సాధించిన డి షణ్ముఖ ప్రియ. ఆమెను అభినందించి ఘనంగా సత్కరించిన ఎక్సలెంట్ భాషా హై స్కూల్ చైర్మన్ యూసఫ్ షరీఫ్, డైరెక్టర్స్ ఖాదర్, గబ్బర్, బండారు నరేంద్ర, ముక్కు వెంకట నర్సారెడ్డి , ప్రిన్సిపల్ అంకం సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు కోసం రాష్ట్రం నలుమూలల నుండి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు వేల సంఖ్యలో పోటీ పడుతుంటారు. కారణం ఒక్కసారి ఇందులో సీటు సాధిస్తే ఆరు సంవత్సరాల ఇంజనీరింగ్ విద్యాభ్యాసం పూర్తిచేసుకుని ఉద్యోగం సాధించే బయటికి వస్తారు అనేది అక్షర సత్యం. పినపాక మారుమూల ప్రాంతంలో బట్టి విధానానికి స్వస్తి పలుకుతూ ఎక్సలెంట్ భాషా హై స్కూల్ యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు అనడానికి పోటీ పరీక్షల్లో వరస ఫలితాలే నిదర్శనం అనడంలో అతిశయోక్తి లేదు అని అన్నారు. ప్రతి పోటీ పరీక్షలో తమ విద్యార్థులను ముందు వరుసలో నిలబెడుతున్న ఎక్సలెంట్ భాషా హై స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులపై తల్లిదండ్రులు, పలువురు విద్యావంతులు ప్రశంసలజల్లు కురిపిస్తున్నారు.

# రెండు గిరిజన సొసైటీల మధ్య వివాదాన్ని పరిష్కరించాలి

## – మధుసూదన్ రెడ్డి



**పినపాక, జూన్ 13(ప్రజాజ్యోతి)** దుగినేపల్లి, చేగర్శల గిరిజన సొసైటీల మధ్య నెలకొన్న వివాదాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని శాంతియుతంగా పరిష్కరించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు.చేగర్శల గ్రామంలో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సొసైటీ సభ్యులు చేపట్టిన దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో దుగినేపల్లి, చేగర్శల గ్రామాలకు ఉమ్మడి గిరిజన సొసైటీ ఉండేదని, అనంతరం రెండు వేర్వేరు సొసైటీలు ఏర్పడ్డాయని తెలిపారు. ఇసుక రీచ్ నిర్వహణకు దుగినేపల్లి సొసైటీకి మాత్రమే తీర్మానం ఇచ్చి, చేగర్శల సొసైటీకి ఇవ్వకపోవడంతో వివాదం మొదలైందన్నారు. దీనిపై చేగర్శల సొసైటీ సభ్యులు ఆందోళనకు దిగడం, దీక్షలు నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు.చేగర్శల సొసైటీ డిమాండ్లు న్యాయమైనవేనని, తమ పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తుందని మధుసూదన్ రెడ్డి తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే భవిష్యత్తులో వివాదం మరింత ముదిరి ఘర్షణలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) పినపాక మండల నాయకుడు చెట్టుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక పట్టీనగర్
# జిన్నెగట్టు రోడ్డును బాగుచేయండి మహాప్రభో

## – సీపీఎం ఆధ్వర్యంలో గ్రామస్థుల ఆందోళన




**బూర్గంపహాడ్, జూన్ 13 (ప్రజా జ్యోతి):** పినపాక పట్టీనగర్ పంచాయతీ నుంచి ఉప్పుసాక పంచాయతీ జిన్నెగట్టు, ఒడ్డుగూడెం గ్రామాలకు వెళ్లే బీటీ రహదారి ఏడు కిలోమీటర్లు గుంతలు, బురదతో అధ్వాన్నంగా ఉందని.. ఈ రహదారిని తక్షణమే బాగు చేయించాలని సీపీఎం ఆధ్వర్యంలో జిన్నెగట్టు, ఒడ్డుగూడెం గ్రామాల ప్రజలు శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఏడాది గ్రామసభల సమయంలో రోడ్డు బాగుచేయిస్తామని తీర్మానాలు చేస్తున్నారే తప్ప ప్రభుత్వాలు మారినా ఈ సమస్య పరిష్కారం కావడంలేదని మండిపడ్డారు. ఉప్పుసాకలో ఆశ్రమ పాఠశాల ఉండటంతో వందలాది మంది పిల్లలు అక్కడే చదువుకుంటున్నారని.. ఆ పిల్లలను చూసేందుకు తల్లిదండ్రులు ప్రతివారం వస్తుంటారని...ఈ రహదారిలో వారు ప్రయాణించాలంటే గోతులు, బురద మధ్యే ప్రయాణం చేయాల్సి వస్తుందని, ఈ రహదారిపై ప్రయాణం నరకంగా మారిందని... ఈ దారిలో ప్రమాదాలు సైతం చోటుచేసుకుంటున్నాయని గుర్తుచేశారు. ఈ విషయంపై పంచాయతీ పాలకులు కానీ... ఐటీడీఏ పీవో స్పందించి ఏడు కిలోమీటర్ల దూరం బీటీ రోడ్డు వేయించి సమస్యను పరిష్కరించాలని అగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళన చేసిన వారిలో గ్రామస్థులు కుర్సా తిరుపతయ్య, బొల్లి శ్రీను, రవికుమార్, ఎడమ వెంకటేశ్వర్లు, సోడె లక్ష్మి, కుర్స ఎర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటయ్య మృతి పార్టీకి తీరని లోటు

## – బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది: కూనంనేని

**కొత్తగూడెం, జూన్ 13 ( ప్రజాజ్యోతి )** సీపీఐ సీనియర్ నాయకుడు పొన్నబోయిన వెంకటయ్య మృతి పార్టీకి తీరని లోటని ఆయన మరణం అత్యంత బాధాకరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మేదరబస్తీకి చెందిన పొన్నబోయిన వెంకటయ్య ఇటీవల మృతిచెందగా శనివారం ఆయన నివాసానికి వెళ్లిన కూనంనేని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా పొన్నబోయిన కుటుంబం పార్టీ బలోపేతానికి, సిద్ధాంతాల వ్యాప్తికి విశేష కృషి చేసిందన్నారు. వెంకటయ్య లాంటి నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడు గణేష్, కార్పొరేటర్ బండి నర్సింహా, పొన్నబోయిన కుమార్, లింగయ్య, ఆరూరి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా రాళ్ల రవాణా

## – అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండల రహదారులపై గ్రానైట్ రాళ్లను తరలిస్తున్న టిప్పర్లు నిబంధనలకు విరుద్ధంగా ఓవర్‌లోడ్‌తో ప్రయాణిస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. పైన ఫోటోలో కనిపిస్తున్నట్లుగా టిప్పర్‌లో భారీ గ్రానైట్ బండలను సామర్థ్యానికి మించి లోడ్ చేయడంతో వాహనం వెనుక భాగం పూర్తిగా నిండిపోయి ఉంది. ప్రయాణ సమయంలో ఈ రాళ్లు జారి పడే ప్రమాదం ఉండటంతో ఇతర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఓవర్‌లోడ్ వాహనాల కారణంగా రోడ్లు దెబ్బతినడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. సంబంధిత రవాణా, గనుల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి ఓవర్‌లోడ్ వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## చింతకాని నూతన ఎస్సైను
## మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి పార్టీ నాయకులు



**చింతకాని, జూన్ 13 ప్రజాజ్యోతి :** చింతకాని ఎస్సైగా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జి నరేష్ ను మండల బీజేపీ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్సై ని శాలువాలతో సన్మానించి, పుష్ప గుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షులు కొండా గోపి మండలం ప్రధాన కార్యదర్శులు ఇమ్మడి సత్యనారాయణ గోదా మంగయ్య సీనియర్ నాయకులు అనగాని రామారావు కోరిపల్లి శీను కొండ వెంకన్న వలను కొండ నరసింహారావు వేముల ఎల్లయ్య బుర్ర శ్రీనివాస్ రావు బక్క సత్యమూర్తి బిజెవైఎం నాయకులు సత్తెనపల్లి గోపి ముంతా సిద్దార్థ చింతాల నరేష్ చిర్రా నాగరాజు చింతల తాతారావు చింతల కృష్ణ మండల నాయకులు పాల్గొన్నారు

## నరసరావు మృతికి కూసంపూడి నివాళి



**సత్తుపల్లి జూన్13(ప్రజా జ్యోతి)** పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన కుక్కపల్లి నరసరావు అనారోగ్యంతో శనివారం మృతిచెంది నారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్, కూసంపూడి మహేష్ ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని, కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో బి.ఆర్.ఎస్ నాయకులు చాంద్ పాషా,తడికమళ్ళ ప్రకాష్ రావు,పాండు, జానీ తదితరులున్నారు.

## మామిడి గుండాల
# భూములకు తుడుం దెబ్బ అండ



**ఇల్లందు, జూన్ 13 (ప్రజా జ్యోతి)** మండలంలోని మామిడి గుండాలలో పేద గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు తుడుం దెబ్బ అండగా ఉంటుందని తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు ఈసం కృష్ణ స్పష్టం చేశారు. శనివారం మండలంలోని మామిడి గుండాల గ్రామంలో భూములను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి గుండాల గ్రామంలో పేద గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను దొరలు, భూస్వాములు ఆక్రమించడం చట్ట విరుద్ధమని ఆరోపించారు. అప్పుడు భూస్వామి 3700 ఎకరాలను పట్టా చేయించుకున్నాడని విమర్శించారు. ఆదివాసి, గిరిజనులు నరుక్కొని 50 ఏళ్లుగా సేద్యం చేస్తూ జీవిస్తున్నారన్నారు. 2008లో ఎకరాల భూమిని సీలింగ్ కింద కుటుంబానికి 5 ఎకరాలు చొప్పున పేదలకు పంచుతున్నామని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందని, కానీ నేటికీ ఆ భూమికి హద్దులు చూపించలేదని గుర్తు చేశారు. అప్పటి భూస్వాముల వారసులు పేదల భూములను మరల ఆక్రమించుకోవడానికి యంత్రాలతో రావాలని చూస్తున్నారని, అలాంటి వారిని అడ్డుకుంటామని తెలిపారు. ఆదివాసిల భూములను రక్షించుకోవడానికి ప్రయత్నించిన వారిపై వివిధ రకాలుగా ఇబ్బందులు, బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మామిడి గుండాల భూములు ఆదివాసి, గిరిజనులకు వచ్చేంతవరకు తుడుం దెబ్బ పోరాటాలు చేస్తుందని, ఎన్ని పోరాటాలు చేసేందుకైనా సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. పాలక ప్రభుత్వాలు ఆలోచించి కొన్ని ఏళ్లుగా వేసం చేసుకుంటున్నా ఆ భూములకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పథకాలు పారదర్శ కంగా ప్రజలకు అమలు చేస్తు న్నాం

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇ న్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారా వు

ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 13, (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్ర భుత్వం అభివృద్ధి సంక్షేమ ప థకాలను పారదర్శకంగా ప్రతి ఒక్కరికి అందేలా ప్రతి గ్రామా నికి అందేలా కృషి చేయడం జరుగుతుందని ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చే శారు. కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు విలేకరుల సమావేశం నిర్వహించి జిల్లా లో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివ రించారు. ఈ సందర్భంగా మంత్రి




మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పలు సంక్షేమ పథకా లను పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకా ల ప్రయోజనాలు అందేలా చ ర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా రైతు లు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, నిరుపేద కుటుంబా ల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నా రు.జిల్లాలో సంక్షేమ పథకాల అమలుపై అధికారులు నిరం తరం పర్యవేక్షణ కొనసాగిస్తు న్నారని, ప్రజలకు ఎలాంటి ఇ బ్బందులు తలెత్తకుండా సేవ లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పే ర్కొన్నారు. ఈ విలేకరుల స మావేశంలో శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కాం త్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చై ర్మన్ మల్లెపూల నరసయ్య, త దితరులు పాల్గొన్నారు.

# అసోంలో కుప్పకూలిన విమానం

## ఐదురుగు వైమానిక సిబ్బంది మృతి!?

గౌహతి,జూన్13(ప్రజాజ్యోతి): అస్సాంలోని జోర్హాట్ వైమానిక స్థావరంలో విమాన ప్రమాదం చోటుచేసుకుంది. భారత వైమానిక దళానికి చెందిన ఏఎన్-32 రవాణా విమానం ఎయిర్‌బేస్ లోపల ల్యాండ్ అవుతుండగా, మంటలు చెలరేగడంతో కూలిపోయింది. ఈ ఘటనలో వాయుసేనకు చెందిన ఐదుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని ఐఏఎఫ్ అధికారులు వెల్లడించారు. తీవ్రంగా గాయపడిన కో-పైలట్‌కు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అత్యున్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఏఎన్-32 జెట్ దృఢమైన, రెండు ఇంజన్లు గల టర్బోప్రాప్ సైనిక రవాణా విమానం. తీవ్రమైన వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా దీనిని రూపొందించారు. ఇది ఎత్తైన ప్రదేశాలలోని ఎయిర్‌ఫీల్డ్‌లలో, వేడి ఉష్ణమండల వాతావరణాల్లోనూ సమర్థంగా పనిచేస్తుంది. 7.5 టన్నుల సరకును, 50 మంది ప్రయాణికులను, 42 మంది పారాట్రూపర్‌లను రవాణా చేయగలదు. ప్రకృతి విపత్తుల సమయంలో మారుమూల ప్రాంతాలలో సామగ్రిని జారవిడవడానికి ఈ విమానాన్ని విస్తృతంగా ఉపయోగిస్తారు.

# బీజేపీ కుట్రలకు మీనాక్షి బలి

## ఎలాంటి కేసు లేకున్నా నామినేషన్ తిరస్కరణ

## టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శ

హైదరాబాద్,జూన్13(ప్రజాజ్యోతి): మీనాక్షి నటరాజన్ విషయంలో బీజేపీ తీరు చూస్తుంటే ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా? లేక నియంత దేశంలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఏమీ లేదని.. నోటీసు మాత్రమే ఉందని స్పష్టం చేశారు.

రాజ్యసభలో బలం పెంచుకోవాలని బిజెపి కుట్రకు పూనుకున్నదని ఆరోపించారు. గాంధేయవాది, నిజాయతీకి నిలువుటద్దం మీనాక్షి నటరాజన్ అని పీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆఫీసు కల్పించుకుని కేసును తప్పుదోవ పట్టించిందని ఆరోపించారు. ఈ విషయంలో ఉరి వేసినా తప్పులేదన్నారు. ప్రధాని నియంతలా వ్యవహరించడం శోచనీయమన్నారు. సుప్రీంకోర్టులో కూడా న్యాయం జరగలేదన్నారు. బీజేపీ ఫాసిస్టు విధానాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. మీనాక్షి తనకు సోదరి లాంటివారన్నారు. 24 గంటల్లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా స్పందించకపోవడం విచారకరమని తెలిపారు.మీనాక్షిని బలి చేశారని.. ఆమె విషయంలో కొంతమంది బీజేపీ నేతలు సానుభూతి తెలిపినట్లు తెలిసిందని మహేశ్ అన్నారు. బీజేపీ నేతలు దిగజారి ప్రవర్తిస్తున్నారని విమర్శలు గుప్పించారు. లీకు వీరులు.. గ్రీకు వీరులు ఉంటే సీఎం సమగ్రంగా విచారిస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి తమపై బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విభేదాలు సహజమని... అంత మాత్రాన కుట్రకు పాల్పడరన్నారు. ఓటు చోరీ చేసి.. ఇప్పుడు సీటు చోరీ చేశారంటూ వ్యాఖ్యానించారు. ప్రధాని ఇంతలా దిగజారి ప్రవర్తించడం బాధాకరమని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# మహిళలను కించపర్చేలా వ్యాఖ్యలు

## షబ్బీర్ అలీకి ఏఐసీసీ షోకాజ్ నోటీస్

హైదరాబాద్,జూన్13(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీలో అంతర్గత వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీపై ఏఐసీసీ సీరియస్‌గా స్పందించింది. మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చిన ఆడియో క్లిప్ వైరల్ కావడంతో పార్టీ హై కమాండ్ చర్యలకు దిగింది. ఈ వైరల్ అయిన ఆడియోలో షబ్బీర్ అలీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు మహిళలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కాంగ్రెస్ పెద్దలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ షబ్బీర్ అలీకి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఆయన ఈ వ్యాఖ్యలు చేయడంపై వివరణ ఇవ్వాలని హుకుం జారీ చేసింది. పార్టీ అంతర్గత వ్యవహారాలను పబ్లిక్‌లో చర్చకు తీసుకురావడంపై కూడా ఏఐసీసీ అసంతృప్తి వ్యక్తం చేసింది. మరోవైపు.. కామారెడ్డి కాంగ్రెస్‌లో వర్గపోరు మరింత ముదురుతున్నట్లు తెలుస్తోంది. షబ్బీర్ అలీ వర్గం, చంద్రశేఖర్ రెడ్డి వర్గం మధ్య విభేదాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. అదే సమయంలో సొంత పార్టీ నేతలపై విమర్శలు, దుష్ప్రచారం జరుగుతోందని ఆరోపిస్తూ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# తీయదనం మాటున గరళం..!



మొదటిపేజీ తరువాయి..

హానికరమని నిపుణులు చెబుతున్నారు. ఈ రసాయనంలో ఉండే విషపూరిత పదార్థాలు మానవ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు ఇలాంటి పండ్లను తీసుకుంటే మరింత ప్రమాదం ఉండవచ్చని పేర్కొంటున్నారు.



**ఆరోగ్య సమస్యలకు ఆహ్వానం :**

రసాయనాలతో మగ్గించిన మామిడి పండ్లను తినడం వల్ల జీర్ణకోశ సమస్యలు, కడుపు నొప్పులు, వాంతులు, విరోచనాలు, తలనొప్పి, అలర్జీలు వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. దీర్ఘకాలంగా ఇలాంటి పండ్ల వినియోగం శరీర ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

**యథేచ్ఛగా సాగుతున్న వ్యాపారం :**

చిన్న వ్యాపారుల నుంచి హోల్‌సేల్ వ్యాపారుల వరకు మామిడి పండ్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. అయితే ఈ పండ్లు ఎలా మగ్గించబడుతున్నాయి.. వాటిలో రసాయనాల వినియోగం ఉందా లేదా అన్న విషయంపై ఎలాంటి పర్యవేక్షణ కనిపించడం లేదని వినియోగదారులు చెబుతున్నారు. మార్కెట్‌లోకి వచ్చే మామిడి పండ్లపై ఎలాంటి తనిఖీలు లేకపోవడం వల్ల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**అధికారుల నిఘా ఎక్కడ..?:**

మామిడి సీజన్‌లో ఆహార భద్రతా శాఖ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, రెవెన్యూ అధికారుల సంయుక్త తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అలాంటి చర్యలు కనిపించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మార్కెట్లు, గోదాములు, నిల్వ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**వినియోగదారులు అప్రమత్తత తప్పనిసరి :**

మామిడి పండ్లను కొనుగోలు చేసే సమయంలో వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సహజంగా మగ్గిన పండ్లకు పరిమళం, రుచి భిన్నంగా ఉంటాయని, అసహజంగా ఒకే రంగులో మెరిసే పండ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. కొనుగోలు చేసిన పండ్లను శుభ్రంగా కడిగి వినియోగించడం మంచిదని సూచిస్తున్నారు.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని, మామిడి పండ్లలో రసాయనాల వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. విషపూరిత రసాయనాలతో మగ్గించిన పండ్ల విక్రయాలను అరికట్టి వినియోగదారులకు సురక్షితమైన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఆదివాసీల ఆచార సాంప్రదాయాలు దేశానికే ఆదర్శం

- అర్హులందరికీ సంక్షేమ ఫలా లు అందిస్తాం
- రిమ్మ గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దుతాం
- రిమ్మ లో గ్రంధాలయం ఏర్పా టు కి రూ.10 లక్షల
- తెలంగాణ రాష్ట్ర మంత్రి జూ పల్లి కృష్ణారావు

ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 13, (ప్రజా జ్యోతి): ఆదివాసీల ఆచార సంప్రదా యాలు దేశానికే ఆదర్శమని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫ లాలు అర్హులైన ప్రతి కుటుం బానికి అందేలా చర్యలు తీసు కుంటున్నామని రాష్ట్ర ఎక్సై జ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు





అన్నారు. శనివారం సిరికొండ మండలం రిమ్మ గ్రామంలో పర్యటించిన ఆయన నూతనంగా నిర్మించి న ఇందిరమ్మ గృహాలను ఆ యన ప్రారంభించారు. లబ్ధి దారులు నైతం కవిత-సోము, తొ డసం సుదర్శన్- మధుబా యి, సీతాబాయి-దేవురావు కుటుంబాలకు చెందిన నూత న ఇందిరమ్మ గృహాలను మం త్రి పరిశీలించి, ప్రభుత్వ సహా యంతో సొంతింటి కల నెర వే రడం సంతోషకరమని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఏర్పా టుచేసిన కార్యక్రమంలో మం త్రి మాట్లాడుతూ, రిమ్మ గ్రా మాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎం పిక చేసి 152 ఇళ్లు మంజూ రు చేయగా ఇప్పటి వరకు 69 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. ఇంకా అర్హులైన కుటుంబా లకు అదనపు గృహాలను మంజూరు చేసేందుకు చర్య లు చేపడుతున్నామని చెప్పా రు. గ్రామానికి అవసరమైన బీటీ రహదారి నిర్మాణానికి చ ర్యలు తీసుకుంటామని తెలి పారు.

**విద్యాభివృద్ధికి ప్రాధాన్యం:**

గ్రామంలో గ్రంథాలయ ని ర్మాణం కోసం రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని మంత్రి ప్రక టించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఉ న్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి తల్లిదం డ్రులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూ చించారు. అర్హులైన ప్రతి కు టుంబానికి కొత్త రేషన్ కార్డు లు, సామాజిక భద్రతా పెన్షన్లు



అందించేందుకు ప్రభుత్వం క ట్టుబడి ఉందని, సంక్షేమ పథ కాల అమలులో ఎలాంటి వి వక్షకు తావులేదని మంత్రి స్ప ష్టం చేశారు.

**మారుమూల ప్రాంతాల అభి వృద్ధికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొ జ్జు పటేల్ మాట్లాడుతూ, ని యోజకవర్గంలోని మారుమూ ల గ్రామాల అభివృద్ధికి ప్రభు త్వం ప్రాధాన్యం ఇస్తోందన్నా రు. రిమ్మ గ్రామంలో ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పే దల సొంతింటి కలను సాకా రం చేస్తున్నామని చెప్పారు. రోడ్లు, విద్యుత్, తాగునీరు త దితర మౌలిక సదుపాయా ల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రభుత్వం అ మలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం చిట్టచివరి లబ్ధిదారు డికి చేరేలా క్షేత్రస్థాయిలో ప ర్యవేక్షిస్తున్నామని తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సమష్టిగా సహకరించాలని పి లుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా సార్ మేడి తొడసం అ మృత్ రావు,సర్పంచ్ పెందూర్ జంగుబాయి, మాజీ సర్పంచ్ పెందూర్ అనిల్ కుమార్, గ్రా మ పటేల్ శంకర్, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షుడు బొద్దు దత్తాత్రి, ప్రజా ప్రతినిధు లు, వివిధ శాఖల అధికారు లు, మండలం లోని వివిధ గ్రా మ పంచాయతీ ల సర్పంచ్ లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గడువుకు ముందే పంజాబ్ ఎన్నికలు

## పార్టీ కార్యాకర్తలు ప్రచారంలోకి దిగండి

## నవంబర్‌లోనే ఎన్నికలు జరిగే ఛాన్స్

## ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సంకేతాలు

చండీగఢ్,జూన్13(ప్రజాజ్యోతి): పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు గడువు కంటే ముందుగానే జరిగే అవకాశం ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంకేతాలిచ్చారు. 2027 ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉండగా, 2026 నవంబర్‌లోనే ఎన్నికలు జరగవచ్చని అన్నారు. 'ఆప్' ముఖ్యమంత్రి అభ్యర్థిగా భగవంత్ మాన్ కొనసాగుతారని ప్రకటించారు. బటిండాలో శనివారంనాడు జరిగిన రోడ్‌షోలో కేజ్రీవాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు తక్షణం ఎన్నికల ప్రచారానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముందస్తు ఎన్నికలకు కారణాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి మద్దతుగా నిలిచిన ఓటర్లకు కేజ్రీవాల్ కృతజ్ఞతలు తెలిపారు. బర్నాలా, మోగా, బటాలా, బటిండా మున్సిపల్ కార్పొరేషన్లకు మేయర్లుగా ఆప్ కౌన్సిలర్లు ఎన్నికయ్యారని, పార్టీ పాలనపై ప్రజలకున్న నమ్మకాన్ని ఇది




ప్రతిబింబిస్తోందని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున ముఖ్యమంత్రి అభ్యర్థిగా భగవంత్ మాన్ కొనసాగుతారని, మరోసారి మాన్ సీఎం అయ్యేందుకు పార్టీ కార్యకర్తలందరూ కృషి చేయాలని కేజ్రీవాల్ కోరారు. గత నాలుగేళ్లుగా పంజాబ్ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని, మద్దతును సాధించిందని అన్నారు. పార్టీల పేరు చెప్పకుండా విపక్షాలపై కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. ఒకటి 'చిట్టా పార్టీ', మరొకటి 'ఫైటింగ్ పార్టీ', మూడో పార్టీ 'ఈడీ పార్టీ' అని అభివర్ణించారు. డ్రగ్స్ సమస్యలు, అంతర్గత పోరాటాలు, సెంట్రల్ ఏజెన్సీలతో ప్రత్యర్థులను భయపెట్టే పార్టీలుగా వారిని పోల్చారు. ప్రజాసంక్షేమ, అభివృద్ధి కోసం పని చేసే పార్టీ ఆప్ మాత్రమేనని, పంజాబ్ నేతల్లో అత్యంత నిజాయితీ కలిగిన ముఖ్యమంత్రుల్లో భగవంత్ మాన్ ఒకరని ప్రశంసించారు. గత ప్రభుత్వాలు అవినీతి, కుంభకోణాల ఆరోపణలు ఎదుర్కొన్నాయని, మాన్ హయాంలో అలాంటి ఆరోపణలు ఒక్కటి కూడా లేవని అన్నారు. ఏవైనా తప్పులు చేసి ఉంటే ఈడీ, సీబీఐ చర్య తీసుకుని ఉండేవని అన్నారు. పంజాబ్‌లో పలు సంక్షేమ పథకాలను ఆప్ అమలు చేస్తోందని, ఉచిత విద్యుత్, రూ.10 లక్షల వరకూ ఆరోగ్య బీమా ప్రజలకు అందిస్తోందని కేజ్రీవాల్ గుర్తుచేశారు. జూలై నుంచి అర్హత కలిగిన మహిళలకు ప్రతినెలా రూ.1,000 ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. షెడ్యూల్డ్ కులాల మహిళలకు రూ.1,500 చొప్పున ఇస్తామని తెలిపారు. కేజ్రీవాల్ రోడ్‌షోలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆప్ సీనియర్ నేత మనీష్ సిసోడియా, పంజాబ్ ఆప్ అధ్యక్షుడు అమన్ అరోరా పాల్గొన్నారు.

# 15న తెరుచుకోనున్న పాఠశాలలు

## స్కూలు బస్సుల ఫిట్‌నెస్‌పై సర్వత్రా ఆందోళన

## వాహనాల ఫిట్‌నెస్‌పై రవాణాశాఖ మార్గదర్శకాలు జారీ

హైదరాబాద్,జూన్13(ప్రజాజ్యోతి): ఈ నెల 15 నుంచి స్కూళ్లు తెరుచుకోనున్నాయి. కొత్త విద్యాసంవత్సరం మరికొద్ది రోజుల్లో ప్రారంభం కాబోతోంది. జూన్ 12 నుంచే ప్రారంభం కావాల్సిన స్కూళ్లు ఎండల కారణంతో 15 నుంచి తెరచుకోనున్నాయి. ప్రైవేట్ స్కూళ్ల బస్సుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఫిట్‌నెస్ లేకుండా బస్సులు తిప్పితే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలున్నాయని వాపోతున్నారు. దీంతో విద్యాసంస్థల వాహనాలకు ఫిట్‌నెస్ తప్పనిసరి అని రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ పేరొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఫిట్‌నెస్ లేని, విద్యార్థులను లెక్కకుమించి ఎక్కించుకుని నడుపుతున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వెహికల్స్‌కు పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్ తప్పనిసరి అని తెలిపారు. డ్రైవర్లు లైసెన్స్ లేకుండా, ఓవర్ లోడ్‌తో వాహనాలు నడిపితే వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 25,987 విద్యా సంస్థల బస్సులు ఉండగా 22,158 బస్సులు ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 3,829 బస్సులు వెంటనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని చంద్రశేఖర్ గౌడ్ సూచించారు. ప్రైవేట్



స్కూళ్లు, కళాశాల యాజమాన్యాలు ఫీజులపై ఉన్న శ్రద్ధ, బస్సుల ఫిట్‌నెస్‌పై కూడా ఉండాలని పేర్కొంటున్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రమాదానికి దారి తీసే అవకాశముందని వాపోతున్నారు. స్కూల్ బస్సుకు పాఠశాల పేరు, ఫోన్ నెంబర్, చిరునామా, బస్సు ఎడమ వైపు పూర్తిగా కనిపించేలా ఉండాలి. వాహనాలు తప్పనిసరిగా పూర్తి కండీషన్‌లో ఉండాలని అధికారులు పేర్కొన్నారు. బస్సు, వ్యాన్‌కు రెండు వైపులా మిర్రర్స్ ఉండాలని, డ్రైవర్ వయస్సు 60ఏళ్లకు మించరాదని పేర్కొంటున్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, డ్రైవర్లు మూడు నెలలకోసారి షుగర్, బీపీ, గుండె పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే, ప్రతీ బస్సుకు ఒక అటెండర్ ఉండా లని, బస్సులో అగ్నిప్రమాద నివారణ పరికరాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ కిట్, అగ్నిమాపక యంత్రం తప్పనిసరిగా వెల్లడిస్తున్నారు. విద్యార్థులను తీసుకొచ్చే వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలి. పాఠశాల ఉన్న ప్రాంతంలో రహదారిపై స్కూల్ జోన్ సైన్ బోర్డులు, రహదారి పై ప్రత్యేక రంగులు వేయించాలి. విద్యార్థులున్నారనే సంకేతాన్ని వాహనాల డ్రైవర్లు దూరం నుంచే గుర్తించేలా పిల్లల ఛాయాచిత్రాలతో బోర్డులు ఏర్పాటు చేయాలి. తరగతుల ప్రారంభం, ముగింపు సమయాల్లో రహదారిపై గేటు వద్ద రద్దీ సమస్య లేకుండా చూడాలి. పిల్లలు, వారి తల్లిదండ్రులు రోడ్డు దాటేలా జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. స్కూల్ బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వ హిస్తాం అని తెలిపారు. ఫిట్‌నెస్ లేకుండా తిరిగే స్కూల్ బస్సుల యాజమా న్యాలపై కఠినచర్యలు తీసుకుంటాం. ప్రైవేటు పాఠశాలల బస్సులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పాఠశాలల బస్సులు నడపాలి. అనుభవం ఉన్న డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలి. తల్లిదండ్రులు కూడా బస్సుల స్థితిపై ఫీడ్‌బ్యాక్ తీసుకొని పాఠశాలల యాజమాన్యాలకు రీమార్కులు తెలియజేయాలి. ప్రమాదా లు జరుగకుండా పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రు లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967